LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

D.R. UTTHAMA HOTEL
డి.ఆర్. ఉత్తమలో వింటర్ ఆఫర్
- వెజిటేరియన్ మీల్స్ (మధ్యాహ్నం మాత్రమే) Rs. 45/-
- అందరికీ అందుబాటులో ఎన్నో రకాల నాన్‌వెజ్ ఐటమ్స్ కలవు.
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ వుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టార్జ్‌లతో కలిపి).
Phones : 317777 -10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 73 సంచిక : 43 25.10.2002 శుక్రవారం 12 పేజీలు వెల : రూ.3.00లు సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

ముఖ్యమంత్రి రుస రుసల మర్మమేమిటి?

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొన్న 19తేది ఆకస్మికంగా నెల్లూరు వచ్చారు. ఆయన పర్యటన వుద్దేశ్యం పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమ పర్యవేక్షణ. అందుకు నెల్లూరు టౌన్ ప్రాంతాలను ఎంచుకున్నారు. మిట్ట మధ్యాహ్నం 12గంటలకు హెలికాప్టర్ దిగాడు. మూడు గంటల పాటు టౌన్లో పలు ప్రాంతాలలో తిరిగాడు. ఆ తర్వాత కృష్ణపట్నంలోవు సందర్శించారు. సాయంత్రం ముత్తుకూరు నుంచే హెలికాప్టర్ ఎక్కి హైదరాబాద్ వెళ్లి పోయాడు.

సాధారణంగా ముఖ్యమంత్రి జరిపే ఆకస్మిక తనిఖీలు అధికారులకు చీవాట్లు పెట్టడానికి పరిమితమౌతున్నాయి. ఏదో ఒక మురుగు కాలువ ప్రక్కన నిలబడి మునిసిపల్ కమీషనర్‌నో; దారిలో కన్పించిన ప్రభుత్వ కార్యాలయంలోకి దూరి ఆ శాఖ అధికారులనో చెడ తిట్టి, సస్పెండ్ చేస్తానని బెదరించి చక్కా పోవడం చంద్రబాబుకు ఆనవాయితీ. అయితే ఈసారి ఆయన అధికారులను వదలిపెట్టి మన మున్సిపల్ ఛేర్మన్ అనురాధపై తన దాడిని కేంద్రీకృతం చేశాడు. నెల్లూరులో వున్న మూడు గంటల పాటు ఆయన ఛేర్మన్‌ను ఎన్ని సార్లు తిట్టాడో లెక్క లేదు. పాపమామే కళ్ల నీళ్ల పర్యంతమౌతున్నా విడిచి పెట్టలేదు. చివరకు ముత్తుకూరులో పత్రికల వారి దగ్గర కూడా మున్సిపల్ అబందర గురించే మాట్లాడాడు.

"మీకేమి నీసాలో నీళ్లు త్రాగుతారు మేమెట్లా చావాలో చెప్పండి!"

అసలు ఆయన పర్యటనే చిరాకుల మయంగా జరిగింది. నెల్లూరు టౌన్లో మొదటి కార్యక్రమం - పొదలకూరు రోడ్డులో జె.ఎస్.రెడ్డి విరాళంతో నెలకొన్న జక్కా సుజాతమ్మ క్యాన్సర్ ఆస్పత్రిలో ఆడిటర్ దశరథరామరెడ్డి సర్జికల్ వార్డు భవనానికి శంఖుస్థాపన. అక్కడే మొబైల్ బ్లడ్ బ్యాంక్‌కు కూడా రిబ్బన్ కత్తిరించాడు. ప్రత్యేకంగా సభ అంటూ లేక పోయినా, ముఖ్యమంత్రిని చూడడానికి చుట్టు ప్రక్కల జనం గుమికూడారు. వారినుద్దేశించి ప్రసంగించబోయే ముందు దాహం తీర్చుకోవడానికి మినరల్ వాటర్ నీళ్లు తాగబోయాడాయన. ఆ జనంలో నుంచి ఒక యువకుడు ముందుకు వచ్చి 'మీకేమండి, సీసాలలో నీళ్లు త్రాగుతారు; మేము మూడు రోజుల నుంచి త్రాగేందుకు నీళ్లు లేక చస్తున్నాము' అని పెద్దగా కేక పెట్టాడు. ఆ యువకుడి విమర్శకు చిత్తర పోయాడు చంద్రబాబు. చేతిలోని నీళ్ల సీసాను గబుక్కున ప్రక్కనున్న సెక్యూరిటీ సిబ్బంది చేతికి ఇచ్చేసి, నీ సమస్య ఏమిటి అని అడిగాడు. ఆ ప్రాంతంలో మునిసిపల్ నీళ్లు సరిగా రావడం లేదట; మీరు మహారాజులు, నీళ్లు కొనుక్కుని అయినా త్రాగుతారు; మా సంగతి ఏమిటి అన్నది ఆ యువకుడి వాదన. ఒక సామాన్య పౌరుడు ముఖ్యమంత్రి స్థాయి నేతను ఇంత నిర్భయంగా నిలదీయడం నిజంగా విచిత్రం. ఆ యువకుడు చెప్పే మాటలు ఆయన వినడం గమనించిన కొందరు మహిళలు కూడా ముందుకు వచ్చి తమ నీళ్ల బాధలు విన్పించుకున్నారు. వారికేమి సమాధానం చెప్పాలో తెలియక మునిసిపల్ ఛేర్మన్‌ను పిల్చి నీకు ఈ సమస్య తెలియదా అని అడిగాడు; ఆమె తనకు తెలియదని నిజాయితీగా చెప్పేసింది. కమీషనర్‌ను అడిగితే నేను కొత్తగా వచ్చాను అని చెప్పి తప్పించుకున్నాడు. దానితో సంబంధిత మునిసిపల్ ఇంజనీరును పిల్చి తన కోపం అంతా ఆయన మీద చూపించాడు. నీ శరీరం చూస్తేనే పని చేసేవాడిగా కన్పించడం లేదు; ముందు రోజూ వాకింగ్ చేయడం అలవాటు చేసుకో అని మందలించి, రేపు సాయంత్రం లోపల ఇక్కడ ఒక బోర్ వేసి వీరందరికి నీళ్లు ఇవ్వమని ఆదేశించి జీపు ఎక్కాడు.


జీపు ఎక్క బోయినందుకు రమేష్‌రెడ్డికి చీవాట్లు!

ఆ జీపులో మంత్రి చంద్రమోహన్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు, కలెక్టర్‌లతో పాటు తాను కూడా ఎక్కబోయాడు రమేష్‌రెడ్డి. అది చూసిన చంద్రబాబుకు కస్సున కోపం వచ్చింది. దిగిపొమ్మని గట్టిగా అరిచాడు. దిగినట్లే దిగి, ముఖ్యమంత్రి అటు తిరగగానే మళ్లీ ఎక్కబోయాడు రమేష్‌రెడ్డి. అది గమనించిన ఆయనకు కోపం ఆగలేదు. నీకు ఎన్ని సార్లు చెప్పినా బుద్ధి రాదా, ఛేర్మన్ తోపాటు తిరగవద్దని కూడా నీకు పలు సార్లు చెప్పాను, అయినా వినడం లేదు అని కసురుకున్నాడు.

నిన్నెవరయ్యా సూపరింటెండెంటును చేసింది? మీరే కదా సార్!

తర్వాతి మజిలీ - పెద్దాస్పత్రి. లోపలకు వెళ్లి చూస్తే ముఖ్యమంత్రికి కాదు, మనకు కూడా కడుపు మండే పరిస్థితి. బాత్‌రూమ్‌ల దగ్గరకు వెళ్లగానే ముక్కులు పగిలి పోయే కంపు; సిఎం వస్తున్నాడని ఆ రోజు పొద్దున్నే ఫినాయిల్ వేసి కడిగారట; ఆ లాంఛనం కూడా లేనప్పుడు ఇంకెంత గబ్బు కొట్టుకుంటుందో వూహించుకోవచ్చు. కిటికీలకు అద్దాలు పగిలిపోయి వున్నాయి. మార్చురీ ముందు పందులు గుంపు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పింది. ఇవన్నీ చూసిన తర్వాత సూపరింటెండెంట్‌ను పిల్చి, నిన్నెవరు సూపరింటెండెంట్‌గా నియమించింది అని వ్యంగ్యంగా అడిగాడు. అతగాడు ఒక్క క్షణం తడబాటు లేకుండా మీరే కదా సార్ అని ఎదురు చెప్పాడు. అందరి ముందు అంత మాట తినవల్సి వచ్చేసరికి ముఖ్యమంత్రి దిమ్మ తిగిరి పోయింది. ఆయననేమీ అనలేక, యూజర్ ఛార్జీస్ వసూలు చేస్తున్నప్పుడు ఆ డబ్బుతో ఆస్పత్రిని శుభ్రంగా పెట్టుకోవచ్చు కదా అని సలహా ఇచ్చి గమ్మున వెనుతిరిగారు. గత పదేళ్లుగా ఒకే కాంట్రాక్టర్ భోజనం సరఫరా చేస్తున్నా ఆ భోజనం ఎట్లా వుందో కూడా చూడలేక పోయినందుకు కలెక్టర్‌ను, కాంపౌండ్‌వాల్ పడిపోయి, అల్లరి మూకలు ఆస్పత్రిలోకి వస్తున్నా అదుపు చేయలేని ఐదవ పట్టణ ఎస్‌ఐని మందలించాడు. డ్రగ్ స్టోర్‌లో వుపయోగపడే వాటికంటే పనికి రాని మందులే ఎక్కువగా వున్నాయని విసుక్కున్నాడు.

కొనవ 2వ పేజీలో



నెల్లూరు పెద్దాస్పత్రిలో రికార్డులు తనిఖీ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ప్రక్కన మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే వేణుగోపాలరెడ్డి, కలెక్టర్ అనంతరాము, ఎమ్మీ రాజేశ్వరమ్మ

కృష్ణా నీళ్లిమ్మని అడగడానికెందుకు మొగమాటం?

కావేరి జలాల కోసం తమిళనాడు, కర్ణాటక మధ్య జరుగుతున్న యుద్ధం మన ప్రభుత్వంలో ఏ కొంచెం కూడా కదలిక తేలేక పోవడం విచిత్రంగా వుంది. తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత కర్ణాటక ప్రభుత్వం బహుముఖంగా పోరాటం చేస్తున్నది. ఆమె సుప్రీం కోర్టులో దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్ ఎస్.ఎం.కృష్ణ ప్రభుత్వానికి మరణ శాసనంగా మారే సూచనలు కన్పిస్తున్నాయి. మరొక ప్రక్క సినీ నటులతో విస్తృతమైన ప్రజా ఉద్యమం నడుపు తున్నారు. ఎస్.ఎం.కృష్ణ కూడా తమ రాష్ట్రం తరపున జరుపుతున్న పోరు సామాన్యమైనది కాదు. సుప్రీంకోర్టు తనను జైలుకు పంపే ప్రమాదం కన్పిస్తున్నా రైతుల కోపం పిడ్డవేనంటున్నాడు. మరొక ప్రక్క ఏ రాష్ట్రంలోనూ కన్పించనంత రాజకీయ ఐక్యత సాధించాడు. కాంగ్రెస్, బిజెపి, జనతాదళ్ వంటి పార్టీ నేతలందరూ ఒక్క మాట మీద నడుస్తున్నారు. కృష్ణకు కోర్టు పల్లగలుగుతున్న ఇబ్బందిని నివారించడానికి మాజీ ప్రధాని దేవగౌడ ఢిల్లీ వెళ్లి కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నారు. రాష్ట్రం సంక్షేమం కోసం అన్ని రాజకీయ పక్షాలు ఏకత్రాటి మీద నడవడం అన్నది మనకు అరుదైన అబ్బురం క్రిందే లెక్క.

కర్ణాటక నుంచి తమిళనాడుకు రావలసిన నీటి పరిణామం కంటే మనకు రావలసిన నీళ్లు ఎక్కువ. కృష్ణ, తుంగభద్ర నదులు రెండు కర్ణాటక మీదుగానే ఆంధ్ర చేరుతాయి. ఈ రెండు నదుల నీటి విషయంలోనూ కావేరి వలెనే స్వార్థ బుద్ధితో వ్యవహరిస్తున్నది కర్ణాటక ప్రభుత్వం. కృష్ణ నీటినంతటిని ఆల్మట్టి రిజర్వాయర్‌లో నిల్వ చేసి క్రిందకు ఒక్క బొట్టు కూడా వదలకుండా మన శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలను ఎండ బెడుతున్నారు వారు. దాని ఫలితంగా కృష్ణ, గుంటూరు, నల్గొండ, కర్నూలు, ప్రకాశం తదితర జిల్లాలలో లక్షలాది ఎకరాల పైరు నాశనమై పోయింది. రేపటి రబీ పంట అసలు వీలయ్యే అవకాశం కన్పించడం లేదు. బచావత్ ట్రిబ్యునల్ అవార్డులోని ఒక సాంకేతిక లోపాన్ని అడ్డం పెట్టుకొని కర్ణాటక ప్రభుత్వం మొత్తం నీటిని బిగబడుతున్నది.

ఈ అవార్డు ప్రకారం మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్‌లకు నీటి పంపకం జరిగింది. పాతిక సంవత్సరాలలో నగటు నీటి ప్రవాహాన్ని లెక్క తీసి, అందులో నికర జలాలను అంచనా వేసి ముగ్గురికీ వాటాలు పంచారు. అయితే కరవు కాలంలో ప్రవాహం తగ్గినప్పుడు ఈ పంపకం ఎట్లా జరగాలో అందులో పేర్కొనలేదు. ఈ సాంకేతిక లోపమే కర్ణాటకకు ఉపకరిస్తున్నది ఇప్పుడు. తమ వాటా క్రింద రావలసిన దాదాపు 600 టిఎంసిల నీటిని తాము వాడుకొన్న తర్వాత మిగిలిన నీటిని మాత్రమే వదులుతున్నామని వారి వాదన. అయితే ఇది న్యాయం కాదు. ప్రవాహం బాగా వున్నప్పుడు నీటిని పంచుకున్నట్లే ప్రవాహం తగ్గినప్పుడు కూడా వున్న నీటిలో దామాషా ప్రకారం పంపకం చేసుకోవడం పెద్ద మనిషి తనం. కాని వారు వచ్చిన ప్రతి నీటి బొట్టును ఆల్మట్టిలో నిలువ చేస్తున్నారు. అదనంగా వచ్చే నీటిని దిగువ వున్న నారాయణపూర్ రిజర్వాయర్‌కు వదలి దాని ద్వారా దాదాపు 600 చెరువులకు వదులుతున్నారు. ఆ చెరువులన్నీ నిండిన తర్వాతే మనకు నీళ్లు ఇస్తారన్న మాట. ఈ

కొనవ 7వ పేజీలో

కలెక్టర్లు, మంత్రుల మధ్య రచ్చలతో ప్రభుత్వం పరువు వీధిపాలు!

మంత్రులు, కలెక్టర్ల మధ్య సత్సంబంధాలు కుదర్చడానికి ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నం ప్రభుత్వం పరువును వీధి పాలు చేసింది. రాష్ట్ర మంత్రులలో కొందరికి తమ శాఖాధికారులతో సయోధ్య లేదు; మరొక ప్రక్క తమ తమ జిల్లాలలో కలెక్టర్లతో పేచీలు పెరిగి పోతున్నాయి. ఇది ఈ రోజుకు ఈ రోజు పుట్టుక్కున వచ్చిన సమస్య కాదు. చంద్రబాబు పదవి స్వీకరించినప్పటి నుంచి వున్న వివాదమే. వీడియో కాన్ఫరెన్స్‌లు, ఆలీ కాన్ఫరెన్స్‌ల పేరుతో ఆయన దాదాపు అన్ని శాఖల వ్యవహారాలపై అన్ని స్థాయి అధికారులతో నేరుగా చర్చలు జరుపుతున్నారు; ఆదేశాలు జారీ చేస్తున్నారు. తుమ్మల నాగేశ్వరరావు, విద్యాధరరావు, దేవేంద్రగౌడ్ వంటి సీనియర్ మంత్రులు అరడజను మంది తప్ప తతిమా మంత్రు లెవరికీ ముఖ్యమంత్రి దగ్గర గట్టిగా మాట్లాడే చనువు లేదు. ఆయన తమ శాఖలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటున్నా వారు అభ్యంతర పెట్టలేక పోతున్నారు. సహజంగా ఇది అధికారులలో మంత్రుల పట్ల అలసత్వానికి కారణమైంది. ఎప్పటి నుంచో వున్న సమస్య ఇది.

కలెక్టర్ల పరిస్థితి వేరు. నిజానికి కలెక్టర్లు తమ తమ జిల్లాలలో తమ మంత్రులు, తెలుగు ఎమ్మెల్యేలు చెప్పినట్లు నడవాల్సిందే తప్ప స్వతంత్రించి వ్యవహరించే అవకాశం లేదు. చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కలెక్టర్లు, ఇతర జిల్లాల అధికారులు తమ ఎమ్మెల్యేలు గీసిన గిరి దాటకూడదని ఆంక్ష విధించి అమలు చేస్తున్నారు. పరిపాలనలో రాజకీయ జోక్యం విపరీతంగా పెంచి పోశారు. దీనికి పరాకాష్ట - పనికి ఆహార పథకం. కలెక్టర్లను దిష్టి బొమ్మలుగా పెట్టి మంత్రులు, ఎమ్మెల్యేలు తమ ఇష్టం వచ్చినట్లు బియ్యం బొక్కేశారు. వీటికి లెక్కా పక్కా కూడా లేదు. నిజానికి మంత్రులకు, కలెక్టర్లకు ఇప్పుడు పేచీ వచ్చింది ఇక్కడే. ఇంత కాలం ఈ పథకంలో ప్రతి పనిని తమ ఇష్ట ప్రకారం జరిపించుకున్న రాజకీయ వాదులు ఇప్పుడవి వివాదంలో పడి హైకోర్టులో విచారణకు వచ్చేసరికి మాకేమీ సంబంధం లేదు, అంతా కలెక్టర్ల ఇష్ట ప్రకారమే జరిగింది అని తప్పించుకుంటున్నారు. కొందరు కలెక్టర్లు మంత్రుల నోటి మాట మీద కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం విడుదల చేశారు. ఇప్పుడు కల తెలుసుకుని చూస్తే అసలు పనులే జరగలేదని, పాత పనులు మళ్లీ చేసినట్లు వ్రాసి బియ్యం తినేశారని తేలుతున్నది. ఇందులో సాంకేతికంగా కలెక్టర్ల బాధ్యత వున్నా నైతిక బాధ్యత మాత్రం మంత్రులదే. కాని వారు దాన్ని స్వీకరించడం లేదు.

మరొక ప్రక్క మిగిలిపోయిన బియ్యం విషయంలోనూ పాత పద్ధతులలోనే వ్యవహరించాలని కలెక్టర్ల మీద వత్తిడి తెస్తున్నారు. అందుకు వారు సిద్ధంగా లేరు. ఈ పథకంపై ఎప్పుడు ఏ విచారణ వస్తుందో తెలియని పరిస్థితి. ఇప్పుడు ముఖ్యమంత్రి కాపాడినా రేపు ఒక వేళ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సమగ్ర దర్యాప్తుకు ఆదేశిస్తే అందరూ ఇరుక్కపోతారు. దానికి భయపడి కలెక్టర్లు కొత్తగా బియ్యం విడుదలకు సిద్ధపడడం లేదు. విడుదల చేసిన కొత్త ధర ప్రకారం, నిబంధనల ప్రకారం ఇస్తామంటున్నారు. అది మంత్రులకు నచ్చడం లేదు. తినమరిగిన కోళ్లు అవి. కొత్త ధర ప్రకారం బియ్యం ఇస్తే వారి లాభం 30శాతం మేర తగ్గిపోతుంది.

ఈ వివాదం మనసులో పెట్టుకుని ముఖ్యమంత్రికి చాడీలు చెప్పారు. ఇది

కొరవ 7వ పేజీలో



నెల్లూరు సోమశిల అతిథి గృహంలో ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎస్‌పేట మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తున్న మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు ఎమ్మీ రాజేశ్వరమ్మ, డిఆర్‌డిఎ పిడి జగన్మోహన్ వున్నారు.

మున్సిపాలిటీ ఛండాలం - ఛేర్మన్ పనికి రాదు!

తెలుగుదేశం ఆఫీస్ వద్ద కడుపులో తిప్పే కంపు!

అక్కడ నుంచి బైపాస్ రోడ్డులోని జిల్లా తెలుగుదేశం కార్యాలయ భవన సందర్శన. బిల్డింగ్ బాగుంది కాని, ఆ

ముఖ్యమంత్రి

మొదటి పేజీ కొరవ

ప్రక్కనే మున్సిపల్ చెత్త మొత్తం కుప్ప వేయడం వల్ల నిన్న తిన్నది కూడా కడుపులోనుంచి వెలికి వచ్చేటంత కంపు వాతావరణం చూసి ముఖ్యమంత్రికి చిరాకు వచ్చింది. ఆ చెత్త కుప్పల ముందు జీపు నిల్పి మున్సిపల్ ఛేర్మన్‌ను చెడ తిట్టాడు. అదే దారిలో చిన్నపిల్లల పార్కు వద్దకు పోవాలని రామలింగాపురం దగ్గర ఆగాడు.

మున్సిపాల్టీ ఛండాలం - ఛేర్మన్ పనికి రాదు!

అక్కడ జనం ఆయన్ను చుట్టుముట్టి తమకు మూడు రోజులకొకసారి కూడా నీళ్లు రావడం లేదని; మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదని ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు. వారిని సంతృప్తిపర్చడానికి ఆయన ఛేర్మన్‌పై దాడి చేశాడు. నువ్వు ఏమి చేస్తున్నావు, రోజూ ఉదయం ఆరుగంటలకు టౌన్‌లో తిరగమని చెప్తే తిరగడం లేదు, నీ మునిసిపాలిటి ఛండాలంగా వుంది, నువ్వు ఈ పదవికి పనికి వచ్చేటట్లుగా లేవు, నీ మీద జనంలో అనుకూలత కంటే వ్యతిరేకతే ఎక్కువగా వుంది, పనితీరు మార్చుకోకుంటే లాభంలేదు అని తిట్ల దండకం మొదలు పెట్టాడు. పాపం అనురాధ కళ్లనీళ్ల పర్యంతమై పోయింది. ఇది చూసి అసమ్మతి ఎమ్మెల్యేల సంతోషం పట్టనలవి కాలేదు; మంత్రి మాత్రం మౌనంగా వింటూ వుండిపోయాడు.

అక్కడ నుంచి సౌత్ స్టేషన్ అండర్ బ్రిడ్జ్ దగ్గర ఆగాడు; అక్కడా ఛేర్మన్‌కు అక్షింతలు తప్పలేదు. తాను జీప్ దిగినా అనురాధ దిగకపోవడంతో పెద్దగా కేక పెట్టాడు. ప్రజలకు సేవ చేసేందుకు మీకు అవకాశం ఇచ్చానమ్మా, మీరు ఇట్లా వెనుక, వెనుక తచ్చాడితే ఎట్లా అని మందలించాడు. బ్రిడ్జ్ కింద నీళ్లు నిలవకుండా చూసే బాధ్యత నీదే అని చెప్పాడు.

నెల్లూరు రోడ్లు చూడండి - మాతో ఎందుకు మాటలు?

అక్కడ నుంచి నేరుగా మద్రాసు బస్టాండ్ కూరగాయల మార్కెట్; వ్యాపారస్తులు మార్కెట్ కమిటీకి బాడుగలు కట్టకుండా ఎగనామం పెడితే వారు కోనని హెచ్చరించాడు. అక్కడ ఒక అంగడి ముందు కూరగాయలు కొంటున్న ఒక వ్యక్తిని పలకరించి ధరలు ఎట్లా వున్నాయయ్యా అని అడిగాడు ముఖ్యమంత్రి; దానికాయన మాతో మాట లెందుకయ్యా, నెల్లూరులో రోడ్లు ఎంత దరిద్రంగా వున్నాయో చూడండి ముందు అని చెప్పాడు. ఆయన అంత గట్టిగా మాట్లాడడం చూసి ముఖ్యమంత్రికి నోట మాట రాలేదు. నిజమేనయ్యా నెల్లూరు రోడ్లు చూసి నేను సిగ్గుపడుతున్నాను. వాటిని చక్క దిద్దుతాను అని సమాధాన పరచి అక్కడ నుంచి వచ్చేశాడు. తర్వాత కలెక్టరేట్‌లో వెలుగు కార్యాలయ భవనం ప్రారంభోత్సవం; ఆ వెంటనే బాలాజీ నగర్. వేణుగోపాలస్వామి కాలేజి పరిసరాలలోని ప్రజలు మురుగునీటి సమస్య విన్నవించారు. ఇక్కడకొచ్చేసరికి ముఖ్యమంత్రి ఓర్పు పూర్తిగా నశించింది. నెల్లూరు మునిసిపాలిటీ పరిస్థితులు బాగా లేవు; ఛేర్మన్, కౌన్సిలర్లు, అధికారులు బాధ్యతతో మెలగడం లేదు; రాజకీయాలు వదిలి ప్రజలకు సేవ చేయడం నేర్చుకోండి అని హిత వచనాలు పలికాడు. మధ్యలో స్థానిక కౌన్సిలర్ కోటం రెడ్డి శ్రీనివాసులురెడ్డి తాము బాగానే పని చేస్తున్నామని పెద్దగా అరిచి చెప్పబోయాడు కాని, ఒక్క కేకపెట్టి అతని నోరు మూయించాడు ముఖ్యమంత్రి.

"ఆఫ్టనిస్తాన్ వెళ్తున్నాము!"

బాలాజీనగర్ నుంచి ఒక ఆర్టిసి హైటెక్ బస్సు ఎక్కి కృష్ణపట్నం ప్రయాణం అయ్యారాయన. అనుకోకుండా తలపెట్టిన కార్యక్రమం ఇది. నెల్లూరు టౌన్ పర్యటన మొత్తం తిట్లు, చిరాకు మయమైతే ఈ ప్రయాణం ఛలోక్తులు, చెణుకులతో నడిచింది. కృష్ణపట్నం మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నియోజకవర్గ గ్రామం. అసమ్మతి ఎమ్మెల్యే పంచకం దాన్ని నిషిద్ధ ప్రాంతంగా భావించి ఇంత కాలం బహిష్కరించి వుండినారు. అయితే ఇది ముఖ్యమంత్రి పర్యటన కాబట్టి బయలుదేరక తప్పలేదు. అది మనసులో పెట్టుకొని, బస్సు ఎక్కి కూర్చున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి "మనమిప్పుడు ఆఫ్టనిస్తాన్ వెళ్తున్నాం, ఒసామాబిన్ లాడెన్ వూరు చూడడానికి" అని ఒక చెణుకు విసిరాడు. ముఖ్యమంత్రి విని వినన్నట్లు వుండిపోయాడు.


మార్గ మధ్యమంలో ముఖ్యమంత్రి వినేటట్లు మరొకసారి, మమ్మల్ని అసమ్మతి అనడం బాగాలేదు, సమ్మతి మేము, అసమ్మతి ఒసామాబిన్‌లాడెన్ అని మరొక చెణుకు విసిరాడు. దానికీ ముఖ్యమంత్రి బదులు పలుకలేదు.

బస్సు లోపల మునిసిపల్ ఛేర్మన్ ఎమ్మో రాజేశ్వరమ్మగారితో తనకు జరిగిన అవమానాలు చెప్పుకొని కళ్లనీళ్లు పెట్టుకున్నది; దారి పొడగునా ఆమెను ఓదార్చడానికే సరిపోయింది ఎమ్మో గారికి. కృష్ణపట్నంలో బస్సు దిగిన తర్వాత ఆదాల ప్రభాకర్‌రెడ్డిని పలకరించడానికి మంత్రి చంద్రమోహన్‌రెడ్డి ఎంతో ప్రయత్నించాడు. కాని ప్రభాకర్ రెడ్డి ఏని విననట్లు వుండిపోయాడు. అది చూసిన తతిమా అసమ్మతి ఎమ్మెల్యేలు ఛలోక్తులు మొదలుపెట్టారు. కృష్ణపట్నంలో కార్యక్రమాలేవీ లేవు. కొద్ది సేపు అటు ఇటు నడిచి ముత్తుకూరు తిరిగి వచ్చి హెలికాప్టర్ ఎక్కేశాడు. వెళ్లబోయే ముందు కొద్ది సేపు విలేఖర్లతో మాట్లాడాడాయన. అక్కడా మునిసిపల్ ప్రస్తావనే. కౌన్సిలర్లు రాజకీయాలు మాని పనులు చేయాలని, పద మూడు కోట్ల ఇళ్ల పన్నుల బాకీ వసూలు చేసుకొంటే నిధుల కొరత వుండదని చెప్పాడు.

మునిసిపల్ రద్దు పుకార్లు

ముఖ్యమంత్రి పర్యటన సమస్తం మునిసిపల్ చీవాట్లతో నిండిపోవడంతో నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ రద్దుకు ఆయన సిద్ధపడుతున్నాడని, దానికి ఇది సూచన అని టౌన్లో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. నిజానికి మొదటి నుంచి ముఖ్యమంత్రికి రమేష్‌రెడ్డి ఇంట్లో పదవి వుండడం ఇష్టం లేదు. టిక్కెట్ సమయంలోనే అభ్యంతరం చెప్పాడాయన. అయితే అప్పట్లో మంత్రిగా వుండిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి పట్టుబట్టి టిక్కెట్ ఇప్పించాడు. మునిసిపాలిటీలన్నీ అదుపుతప్పి పోతున్నాయని, అవినీతిమయం అవుతున్నాయని, అందువల్ల మన పార్టికి చెందిన ఒక ఛేర్మన్‌పై చర్య తీసుకొంటే అది తతిమా వారందరికీ హెచ్చరికగా వుంటుందని, నెల్లూరులో ఆ ప్రయోగం చేస్తే ఎట్లా వుంటుందో చెప్పమని ఒక సారి ముఖ్యమంత్రి అధికారులతో చర్చ జరిపినట్లు కూడా వినికిడి. అయితే

కొరవ 7వ పేజీలో



సంస్మరణ

మా అభివృద్ధికి కారకులు, మమ్ము ఎంతో ఉన్నతిలో నిలిపిన మహామనిషి

ఏనుగ చంద్రశేఖర రెడ్డి గారు

జననం : 17.11.1934
మరణం : 30.10.1999

స్వర్గస్థులై 30.10.2002 తేదికి మూడుసంవత్సరాలు పూర్తవుతాయి.

తృతీయ వర్ధంతి

సందర్భంలో వారిని సంస్మరిస్తూ, భగవంతుడు ఆయన ఆత్మకు చిరశాంతిని కలుగజేయాలని ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

భార్య : ఏనుగ సుజాతమ్మ

కుమారులు ... కోడళ్ళు
ఏనుగ మురళీమోహన్ ... కల్పన
ఏనుగ అశోక్ రెడ్డి ... ఉషాలక్ష్మి

కుమార్తె ... అల్లుడు
పద్మలత ... పల్లంరెడ్డి రామలింగారెడ్డి

మనుమళ్లు ... మనుమరాళ్లు: రోహన్, రాహుల్, సౌమ్య, పూజిత, అనూష

తెరమరుగౌతున్న తెహల్కా!

తెహల్కా డాట్ కామ్ ఇంటర్నెట్ వెబ్ పోర్టల్ మూతపడబోతున్నది. పత్రికా రంగంలోని వారందరికీ మనఃక్లేశం కల్గించే వార్త ఇది. రాజకీయ వ్యవస్థలోని అవినీతి కుళ్లును కడిగి ప్రక్షాళన చేయాలన్న సదుద్దేశ్యంతో తెర మీదకు వచ్చిన ఈ ఆధునిక సమాచార మాధ్యమం అదే రాజకీయ వ్యవస్థ కుట్రలకు బలి కావడం నిజంగా విచారకరం.

ఇంటర్నెట్ అంటే ఏమిటో, అందులో వెబ్ పోర్టల్ ఏ రూపంలో కన్పిస్తుందో, ఎట్లా పని చేస్తుందో తెలియని వారికి కూడా తెహల్కా డాట్ కామ్ సుపరిచితం. పత్రికలు చదివే వారిలో ఈ పేరు తెలియని వారంటూ ఎవరూ వుండరనడం అతిశయోక్తి కాదు. దీనికంత ప్రచారం, ప్రసిద్ధి కల్గించడానికి - దానిలో పని చేసే పాత్రికేయుల అరుదైన, అన్వేషణాపూర్వకమైన పాత్రికేయ స్ఫూర్తి కారణం. భారత క్రికెట్ క్రీడాకారులు మ్యాచ్ ఫిక్సింగ్ అకృత్యాలకు పాల్పడే తీరును వెల్లడి చేయడం ద్వారా మొట్టమొదటిసారిగా ఈ పోర్టల్ ప్రజల దృష్టిలో పడింది. అప్పటి నుంచి వారు సృష్టించిన సంచలనాలు అన్నీ ఇన్నీ కావు. వాటన్నింటికీ పరాకాష్ట రక్షణ శాఖలో వేళ్లూనుకున్న అవినీతిని వెలికి తీసిన విధం. రాజకీయవాదులు, సైన్యాధిపతులు, వున్నతాధికారులు ఒక కూటమిగా ఏర్పడి రక్షణ పరికరాల కొనుగోలులో ఎంత విచ్చలవిడి అవినీతికి పాల్పడుతున్నది, కాసుల కోసం దేశ భద్రతను ఏ తీరులో అమ్మకం పెడుతున్నది కళ్లకు కట్టినట్లు చూపించారు వారు. అనాటి బిజెపి అధ్యక్షుడు బంగారు లక్ష్మణ్, సమతా పార్టీ నేత జయా జైట్లీ, రక్షణ మంత్రి జార్జి ఫెర్నాండెజ్ తదితరులందరూ వీరు పన్నిన వలలో చిక్కుకపోయారు. పత్రికలలో ఇటువంటి అవినీతి కుంభకోణాలు ప్రచురితం కావడం సహజమే. అయితే ఇప్పటి వరకు మనకు తెల్సిన ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం - ఆయా వార్తా కథనాలకు ఆధారం చూపించే పాత్రలు, ఫోటోలు సంపాదించడం వరకే పరిమితం. కాని తెహల్కా విలేఖరులు మొట్టమొదటిసారిగా వీడియో సాక్ష్యంతో సహా నేతల దుర్నీతిని ప్రజల ముందు పెట్టారు. భారతీయ పత్రికా రంగానికి మును పెన్నడూ అనుభవం లేని పరిశోధన ఇది. ఇందు కోసం తెహల్కా విలేఖరులు చేసిన కృషి, చూపిన సాహసం, పడిన శ్రమ, పెట్టిన ఖర్చు అంతింతా కాదు.

ఇదే మరొక దేశంలో జరిగి వుంటే ఆ పాత్రికేయులను, ఆ సమాచార సంస్థను జాతీయ స్థాయి పురస్కారంతో సత్కరించి వుండేవారు. కాని ప్రజా జీవితంలో వున్నత ప్రమాణాలకు ప్రతీకగా మనం భావించే వాజ్‌పాయి సర్కారు వారిని వేట కుక్కల వలె వెంటాడుతున్నది. వారు వెలికి తీసిన అవినీతి కుంభకోణం సూత్రధారులైన నేతలను, అధికారులను శిక్షించవల్సింది పోనిచ్చి, వెలికి తీసిన విలేఖరులపై రకరకాలుగా కేసులు పెట్టి, దాడులు చేసి, హింసిస్తున్నది. సిబిఐ, పోలీసు యంత్రాంగం సమస్తం వారిని లక్ష్యంగా చేసుకుని హింస పెడుతున్నది. జింక పిల్లలను వేటాడారని, అరుదైన పక్షులను చంపారని కూడా వారిపై తప్పుడు కేసులు బనాయించారు. అకారణంగా అరెస్ట్‌చేసి యాతన పెట్టారు. తెహల్కా సంస్థకు వున్న ఆర్థిక వనరులన్నింటినీ స్థంభింప చేసింది కేంద్ర ప్రభుత్వం. వారికి ఆర్థికంగా తోడ్పడే పారిశ్రామికవేత్తలందరికీ తీవ్రమైన హెచ్చరికలు చేశారు - ఒక్క రూపాయి ఇచ్చినా వూరుకొనేది లేదని. ఆ సంస్థ నిర్వాహకులకు చెందిన కంపెనీలకు బ్యాంకులు అప్పు ఇవ్వకుండా చేశారు. కంపెనీ చట్టం ప్రకారం పలు రకాలైన కేసులు పెట్టి వూపిరాడకుండా బిగించి పేశారు. ఆరు నెలల నుంచి తమ సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని దయనీయ స్థితికి దిగజారిపోయింది - తెహల్కా సంస్థ. ఫలితం - ఈ తెరమరుగు.

పత్రికా రంగానికి ఇంత కంటే విషాదకర పరిణామం వేరొకటి వుండదు. ప్రజాస్వామ్యయుతంగా పత్రికా ధర్మాన్ని నెరవేర్చే విలేఖరులను ప్రభుత్వ పెద్దలు, పోలీసులు ఇంతగా వత్తిడికి గురి చేసి, తమ వృత్తి మానుకోవాల్సిన పరిస్థితి కల్పించడం అనాగరికం. రాజకీయవాదులు ఇంత నిర్లజ్జగా పత్రికా రంగంపై దాడులు చేస్తుంటే దేశంలోని పెద్ద పెద్ద పత్రికలు, పాత్రికేయులు మౌనంగా వుండి పోవడం మరీ క్షమార్హం కాని నేరం. పత్రికా స్వేచ్ఛ

జమీన్‌రైతు

రాజ్యాంగం మనకు ప్రసాదించిన వరం. దాన్ని నిర్వీర్యం చేయడానికి జరిగే ప్రతి కుట్రను పాత్రికేయులందరూ సమిష్టిగా ఎదుర్కోవడం తప్పనిసరి. ఇటువంటి పెడ ధోరణులను మొగ్గలోనే త్రుంచడంలో పత్రికా రంగం విఫలమైతే దాని దుష్ఫలితాలు దారుణంగా వుంటాయి. ఈ రోజు తెహల్కాకు జరిగింది రేపు ప్రతి పత్రికకు, ప్రతి సమాచార సాధనానికి ఎదురయ్యే ప్రమాదం వుంటుంది. పత్రికా స్వేచ్ఛ లేని ప్రజాస్వామ్యం కరి మ్రింగిన వెలగ పండుతో సమానం. తమ దారిలో నడవని సమాచార సాధనాలను అణిచివేయడంలో ఒకసారి విజయం సాధిస్తే ఇక పాలకుల దుశ్చర్యలకు పట్టపగ్గాలు వుండవు. ఈ ప్రమాదం నివారించడం కోసమైనా తెహల్కాకు మద్దతుగా ప్రతి భారతీయ పత్రికా సంస్థ, పాత్రికేయుడు ఉద్యమం నడిపించాల్సి వుంటుంది.

ఇందులో ప్రజల పాత్ర కూడా తక్కువమే కాదు. పత్రికా రంగం పాలకులను చూసి భయపడే దుస్థితి ఏర్పడితే దాని వల్ల ఎక్కువ నష్టం జరిగేది ప్రజలకు మాత్రమే. నిర్భయంగా, నిజాయితీగా నిర్మొగమాటంగా వార్తలు వ్రాసే విలేఖరులను; సాహసోపేతంగా వ్యవహరించే సమాచార సాధనాలను తమ స్వంత తోబుట్టువుల వలె చూసుకుంటే ప్రజలకు ప్రజాస్వామ్య ఫలాలు సక్రమంగా అందుతాయి. తెహల్కా మూసివేతకు కారకురాలైన కేంద్ర ప్రభుత్వ నిరంకుశ ధోరణిని నిరసించడంతోపాటు; ఆ సంస్థలోని విలేఖరులకు నైతిక మద్దతు కల్పించడం కూడా ప్రజల బాధ్యత.

ఏది ఏమైనా తెహల్కా మూసివేత బాధాకరమైన పరిణామం. శ్రీశ్రీ భాషలో చెప్పాలంటే "దొంగలంజా కొడుకులు అసలే మసలే ధూర్త లోకంలో బ్రతకలేక సెలవంటూ వెళ్లి పోతున్న" ఈ సాహసోపేత సమాచార సాధనానికి జమీన్‌రైతు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నది. ఈ పరిస్థితికి ప్రేరేపించిన పాలకుల దుర్నీతిని నిరసిస్తున్నది.

జమీన్‌రైతు 24-10-1952

పేజీలు: 8 వెల:0-2-0

నెల్లూరు ముచ్చట్లు

నెల్లూరు చైర్మన్ ఎన్నిక

చైర్మన్ ఎన్నిక బహుశా, 11,12 తేదులలో జరుగవచ్చు. చైర్మన్ ఎవరనే ప్రశ్నను గూర్చి ఇక వివాదమే లేదు. ఏసిని మార్చడం మాకూ ఇష్టమే. కానీ ఏదీ, చూపించండి - అంతకంటె మించిన చేతిని? లక్షమంది ప్రజాభ్యుదయానికి సంబంధించిన ప్రశ్నను ఆలోచించేటప్పుడు ఈర్ష్యలు, వ్యక్తిగత ద్వేషాలు కట్టిపెట్టండి. ఒక స్వతంత్ర పార్టీ విషయం అతనేమీ చేయలేదని, తక్కిన విషయాలలో అతనిని ద్వేషించడం మున్నూటికి తగనిపని. అదీగాక నిన్నటి ఎలక్షన్‌లో స్పష్టంగా రుజువయిపోయిన తర్వాత ఇంకా ఆ [illegible] ఎందుకు? సమర్థుడు, కార్యదక్షుడు, పదిమందికీ ఉపకరించే [illegible] మనిషి ఇప్పుడతనొక్కడే కనపడుతున్నాడు. వెంకటేశ్వర్లు గారు గెల్చి వుంటే, కొంతవరకన్నా ఈ ప్రశ్న వుదయించేదేమో కాని, యిప్పుడు మరొక ప్రశ్నకు అవకాశమే లేదు.

లేకపోతే పిల్లల్లో పిల్లకు ద్వేషాలు పురికొల్పడానికి [illegible] ఎదుటి పక్షం వారు పూనుకున్నట్లు [illegible] తున్నమాట మాత్రం నిజం. ఒక మూల చంగన్న రేపు తున్నారు. మరొక మూల ముస్లింలలో ఒకరిని వుండమంటున్నారు. ఇదంతా చీలదీసే యత్నమే గాని, వాళ్లను బాగు చేయడానికి గాదు. చంగన్నగాని, మరొకరుగాని ఎదుటి పక్షాల వారి మాయలకు లోపడ్డారంటే అథః పాతాళానికి కుంగి పోతారే గాని పైకి రాలేరు. అసలు ఎదుటి పక్షాలవారి కృషి అంతా సమర్థుణ్ణి ఎన్నుకోందామని గాదు. ఏసి రెడ్డిని రాకుండా చెయడం మాత్రమే. అదీ ఈర్ష్యవుతుందే గాని తగిన ఆలోచన గాలేదు.

50 ఏళ్ల క్రితం

అయితే వెనుకటి వలెనే గాకుండా మునిసిపాలిటి టౌన్ విషయాలలో ఎక్కువ శ్రద్ధ వహించి కొత్తపోకడలు తొక్కవలసి వుంటుంది. ఇదీగాక టౌన్‌లో అన్ని పక్షాల సానుభూతిని సంపాదించుటకు ప్రయత్నించ వలసి వుంటుంది. అందుకని టౌన్‌లో అన్ని వర్గాలకు చెందిన పెద్దలైన మాల కొండయ్య, శివరామయ్య, తిక్కవరపు రామిరెడ్డి, రైతా సుబ్బరామయ్య, పిన్నా రాజగోపాలరావు [illegible] సలహా సంఘాన్ని చేసి మునిసిపాలిటి అభివృద్ధి విషయాల్లో వారి సలహాలు

తరువాయి 10వ పేజీలో

జనవాణి

పాఠాలలోనూ రాజకీయమా?

విద్యార్థులకు పాఠ్య ప్రణాళికలు రూపొందించే సమయంలో రాజకీయ పక్షాలు తమతమ సిద్ధాంతాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందింప జేసుకొని వాటిని విద్యార్థులపై రుద్దడం ప్రమాదకరమైన పోకడ. వివిధ రాష్ట్రాలలో అధికారంలో వున్న రాజకీయ పార్టీలు ఇప్పటికే విద్యను రాజకీయమయం చేశాయన్న ఆరోపణలు వచ్చాయి. పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టులు తమకు అనుగుణమైన భావజాలాన్ని పాఠ్య ప్రణాళికల్లో చొప్పిస్తే, గుజరాత్‌లో బిజెపివారు తమకు అనుకూలమైన సిద్ధాంతాలను చొప్పిస్తున్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో పరిస్థితులలో మార్పు లేదు. పాఠ్యాంశాల నిర్ణయంలో రాజకీయ జోక్యాన్ని నిలువరించకపోతే విద్యారంగం గాడి తప్పుతుంది.

నెల్లూరు — వి. శ్రీనివాస్

రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందే!

ఏపిసిసి అధ్యక్షుడు వైఎస్ రాజశేఖర రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా తిరిగి బహిరంగ సభల్లో చేసిన రైతులకు ఉచిత విద్యుత్ వాగ్దానం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఉచిత విద్యుత్ ఇవ్వడం అసాధ్యమైనదేమీ కాదని కాంగ్రెస్ పార్టీ నాయకులంటున్నారు. అయితే పంజాబ్‌లో కాంగ్రెస్ ఏలుబడిలోని ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం తలకు మించిన భారం అని ఆ సౌకర్యాన్ని ఉప సంహరించుకొందని ప్రతిపక్షాలు చెబుతున్నాయి. రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తే 450కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, ఇది ప్రభుత్వం ప్రచారం కోసం వినియోగిస్తున్న మొత్తం కంటే తక్కువని రాజశేఖరరెడ్డి చెబుతున్నారు. రాష్ట్రంలో ఉత్పత్తి చేసే విద్యుత్‌లో సగానికి కూడా బిల్లులు వసూలు చేయలేక పోతున్నట్లు రాష్ట్ర విద్యుత్ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు కూడా ఒప్పుకొన్నారు. రాష్ట్రంలో కరవు, కొన్ని చోట్ల అతివృష్టి మూలంగా మన రాష్ట్రంలో వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నందున ఇక్కడి పరిస్థితులు ప్రత్యేకంగా లెక్కకట్టి అధికారంలో వున్న ప్రభుత్వాలు రైతులకు కొన్నాళ్లు ఉచిత విద్యుత్ ఇస్తే బాగుంటుంది.

బుచ్చిరెడ్డిపాలెం — ఎస్. సుబ్బరామయ్య

థాకరే పద్ధతి మార్చుకోవాలి

దసరా సందర్భంగా శివసేన నేత బాల్ థాకరే మైనార్టీలను రెచ్చగొట్టే రీతిలో మాట్లాడారు. దేశంలో మత సామరస్య పరిస్థితులు అసలే అంతంత మాత్రంగా వున్నాయి. గుజరాత్‌లో మోదీ దురంతాల తర్వాత మైనార్టీలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని జీవిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక రాజకీయ పార్టీకి ప్రాతినిధ్యం వహించే బాల్‌థాకరే ఈ విధంగా మాట్లాడటం తగదు. సమాజంలోని అన్ని వర్గాల మధ్య శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా చేయవలసిన రాజకీయ నాయకులు ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నించడం దారుణం. థాకరే తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తనను చట్టం, న్యాయం ఏమీ చేయలేవని పరిహసించడం పరిపాటయ్యింది. దసరా సందర్భంగా థాకరే చేసిన వ్యాఖ్యలకు మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనపై కేసు నమోదు చేసిందే తప్ప ప్రత్యక్ష చర్యలు తీసుకోలేదు. థాకరే తన పద్ధతి మార్చుకొనేలా ఆయనకు చట్ట, న్యాయ వ్యవస్థలు కలసి ఒకసారి గట్టి బుద్ధి చెప్పాలి.

నెల్లూరు — ఎం. సుదర్శనం

బాలాజీ నగర్ డ్రైనేజి సమస్య

బాలాజీనగర్ డ్రైనేజి సమస్యను

తరువాయి 10వ పేజీలో

టీచర్లకు బోగస్ సొగసు

జిల్లా చరిత్రలో ఇప్పటి వరకు కనీవిని ఎరుగని రీతిలో గత ఐదేళ్లుగా జరిగిన టీచర్స్ రిక్రూట్‌మెంట్‌లో నకిలీ కుల, వికలాంగుల ధృవీకరణ పత్రాలు సమర్పించి వేలాది మంది ఉద్యోగాలు పొందారు. కష్టపడి చదివినవారు, వాస్తవంగా రిజర్వేషన్లకు అర్హులు ఉద్యోగాలు రాక అన్యాయమై పోయారు. విద్యాశాఖ, రెవిన్యూ అధికారులు, కొందరు ఉపాధ్యాయుల అండతో అర్హు ఆపు లేకుండా

నకిలీ కులపత్రాలు విచారణకు ఆదేశాలు

కొనసాగుతుండిన ఈ బోగస్ వికలాంగ ధృవీకరణ పత్రాలఅవినీతి రాకెట్‌పై ఈ ఏడాది రిక్రూట్‌మెంట్ వ్యవహారాలు చూసిన జాయింట్ కలెక్టర్ షంషేర్ సింగ్ రావత్ దృష్టి నిల్పి విచారణ చేయించడంతో పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. 2000, 2001 సంవత్సరాల్లో జరిగిన టీచర్ రిక్రూట్‌మెంట్‌లో అన్ని అవయవాలు బాగున్న వారు తాము వికలాంగులమని సర్టిఫికేట్లు దాఖలు చేసి వుద్యోగాలు పొందారని గొడవ జరిగింది. కాని అప్పటి జిల్లా యంత్రాంగం ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకోలేదు. కాని ఈసారి సీతారాంపురం మండలంలో పని చేసే సుదర్శన్ అనే ఉపాధ్యాయుడొకరు ఉన్నత కులాల వారికి ఎస్‌సి, ఎస్‌టిగా తానే నకిలీ సర్టిఫికేట్లు సృష్టించి అమ్మాడు. ఇటువంటి నకిలీ సర్టిఫికేట్లను మర్రిపాడు, సీతారాంపురం, కలువాయి, ఆత్మకూరు, వరికుంటపాడు మండలాలకు చెందిన 22మంది నిరుద్యోగులు సమర్పించి ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారు. నెల్లూరు అనురాగ్ హోటల్‌లో కూర్చొని ఈ ఉపాధ్యాయుడు ఈ పనికి పాల్పడి ఒక్కొక్కరి వద్ద లక్ష రూపాయల మేర దండుకొన్నాడట. డబ్బు లివ్వడం, సర్టిఫికేట్ల పంపకం విషయంలో గొడవలొచ్చి ఈ వ్యవహారం బయటపడింది. ఈ విషయమై పత్రికలలో వార్తలు రావడం విద్యార్థి, కుల సంఘాల నాయకులు జాయింట్ కలెక్టర్‌ను కలిసి విచారణ చేయమని డిమాండ్ చేయడంతో ఆయన స్పందించి 2001, 2002 డిఎస్సీలలో రిజర్వేషన్ కేటగిరిపై ఉద్యోగాలు పొందిన వారి కుల సర్టిఫికేట్లన్నీ విచారించ

తొరవ 11వ పేజీలో



పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నెల్లూరులో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి. ప్రక్కన ఎఎస్పీ, టౌన్‌డిఎస్పీ, ఎస్‌ఐలున్నారు.

పోయినవారు అమరులు ఉన్నవారు దరిద్రులు

పోలీసు అమర వీరుల సంస్మరణ పేరుతో ప్రకటనలకు లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్న పోలీసు శాఖ అమరవీరులైన పోలీసుల కుటుంబాలను ఆదుకొనే ప్రయత్నం చేయడం లేదు. జిల్లాలో విధి నిర్వహణలో ప్రాణాలు పోగొట్టుకున్న పదిహేను మంది పోలీసు కుటుంబాల పరిస్థితి దారుణంగా వుంది. కొన్ని కుటుంబాల వారు కూలికి వెళ్లి జీవిస్తుంటే, మరికొందరు కాగితపు కవర్ల తయారీ, బీడిలు చుట్టుకొని దుర్భర

ఎస్పీగారూ! దయపెట్టండి

దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారిలో వరికుంటపాడు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు లాజరస్, పురుషోత్తం, బలరామిరెడ్డి, చంద్రహాస్, సిహెచ్. లింగం, మల్లికార్జున సింగ్, హనుమాన్ నాయర్, వర్సిరెడ్డిలున్నారు. విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకున్న హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు (పిసి నెంబరు: 1337), బి.శ్రీనివాసులు (పిసి నెంబరు: 1233), వెంకటేష్ (పిసి. నెంబరు: 1819) వున్నారు. ఎస్‌ఐ వెంకటేశ్వర్లు కుటుంబానికి సాయం సంగతి పక్కన వుంచితే హంతకులను సైతం పోలీసులు ఇంత వరకు పట్టుకోలేదు. పాత రోజులలో ఎంఎస్‌సి చదివి ఎస్‌ఐగా చేరిన వెంకటేశ్వర్లు ప్రమోషన్ లేకుండానే చివర వరకు ఎస్‌ఐగా కొనసాగారు. 'కొండవీటి సింహం'గా బిట్రగుంట వంటి ప్రాంతాల్లో పనిచేసినప్పుడు పేరు తెచ్చుకొన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, టి.శ్రీనివాసులు, వెంకటేష్‌లకు ప్రభుత్వం ఇంత వరకు ఆర్థిక సహాయం అంద చేయలేదు.

1994లో జరిగిన ఎన్నికల్లో వరంగల్ ప్రాంతానికి బందోబస్తుకు వెళ్లిన వెంకటగిరి పోలీసు బెటాలియన్‌కు చెందిన పలువురు పోలీసులు నక్సల్స్ మందు పాతరకు బలయ్యారు. 1997లో కానిస్టేబుల్స్ కృష్ణ గుంటూరు జిల్లాలలో నక్సల్స్ చేతుల్లో హతమయ్యారు. వీరందరికి నష్టపరిహారాలు, రావాల్సిన ఉద్యోగాలు ఇప్పించి ఇప్పుడున్న పరిస్థితులు విచారించి వీరి కుటుంబాలను ఆదుకొంటే బాగుంటుంది. అమర పోలీసుల సంస్మరణ దినోత్సవం రోజు

తొరవ 11వ పేజీలో

మామూళ్లలో `చిక్కిన' ట్రాఫిక్

ఎంత సరిచేసినా కుక్కతోక వంకరే అన్న తీరులో అవినీతికి అలవాటు పడ్డ ట్రాఫిక్ పోలీసులు తమ పద్ధతులను మార్చుకోవడంలేదు. ఎప్పటి కప్పుడు క్రొంగొత్త పద్ధతులద్వారా అవినీతికి పాల్పడుతూనే వున్నారు. సహజంగా ట్రాఫిక్ పోలీసులు, ఎస్‌ఐలుఓవర్ టేక్, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నవారిని, సంఖ్యకు మించి ప్రయాణీకులను ఎక్కించుకొన్న ఆటోలు ఆపి ప్రశ్నించవచ్చు. అన్నీ సక్రమంగా వుంటే వెనువెంటనే వాహన చోదకులను వదలి వేయాలి. కాని కొందరు ట్రాఫిక్ ఎస్‌ఐలు రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయేలా వాహనాలను ఆపుతూ గంటలకొద్ది విచారణ చేస్తున్నారు. స్కూటరిస్టులను ఏదో ఒక కాగితం లేదని 300 రూపాయలు ఫైన్ కట్టమంటారు. అతను జేబులన్నీ వెతుక్కొని రెండు వందలిస్తే మిగతా వంద కట్టి రశీదు తీసుకెళ్లమని వదిలేస్తున్నారు. వెళ్లిన వ్యక్తి తిరిగొచ్చి వందకట్టి రశీదు తీసుకున్న సాదృశ్యం ఒక్కటైనా లేకుండా పోయింది. ఈ విధంగా రశీదు ఇవ్వని మొత్తాలను ఎస్‌ఐలు జేబుల్లో కుక్కేస్తున్నారు. ఒక్కొక్క ఎస్‌ఐకు ఎస్పీ రోజుకు నిర్దేశించిన టార్గెట్ 2,500 రూపాయలకు మించి వసూలు చేసే మొత్తాలన్నీ ట్రాఫిక్ ఎస్‌ఐలు తమ స్వంతం చేసుకొంటున్నారు. ఆర్టీసి బస్టాండ్‌వద్ద వుండే ఎస్‌ఐకి, అక్కడ డ్యూటీలో వుండే కానిస్టేబుల్ టౌన్ బస్సుల వారి వద్ద డైలీ మామూలు వసూలుచేసి తెచ్చి, తానుకొంత తీసుకొంటున్నాడు. మద్రాస్ బస్టాండ్‌వద్ద వుండే కూరగాయలు, పండ్లమార్కెట్ వ్యాపారుల వద్ద ఒక ప్రైవేటు వ్యక్తి మామూళ్లు వసూలుచేసి ట్రాఫిక్ పోలీసులకు తెచ్చి ఇస్తాడు. వెంకటేశ్వరపురం, ఆత్మకూరు బస్టాండ్, అయ్యప్పగుడి సెంటర్లలో ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించే పోలీసులు ప్రతి లారీవద్ద కొద్దో గొప్పో మామూలు వసూలు చేస్తారు. పశువులతో వెళ్లే లారీ అయితే ముక్కుపిండి మరీ వసూలుచేసి ముందుకు కదలనిస్తారు. ఇటీవల ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి గుంటూరుకు వెళ్లివస్తూ వెంకటేశ్వరపురం వద్ద లారీలనుంచి డబ్బు వసూలు చేస్తుండిన కానిస్టేబుల్‌ను స్వయంగా చూసి ఉదయానికల్లా విఆర్‌కు పిల్చారు. ఎస్పీ, ఎసిబి అధికారులు వస్తారనే భయంతో అయ్యప్పగుడి ప్రాంతంలో లారీలవద్ద మామూళ్ల వసూలుకు ట్రాఫిక్ పోలీసులు కొందరు ప్రైవేట్ వ్యక్తులను నియమించుకొన్నారు. రాత్రి 12 గంటల తర్వాత వాహనాలపై వెళ్లే వారిపై పోలీసుల దౌష్ట్యం. మామూళ్ల వసూళ్లు జాస్తిగా వుంది. ట్రాఫిక్ పోలీసులు కట్టమన్న జరిమానా, మామూలు ఇవ్వకపోతే ఆ వాహనాలను ట్రాఫిక్

నెల్లూరు సంగతులు

పోలీస్ స్టేషన్‌కు తరలిస్తారు. అక్కడ రైటర్ ఇతర సిబ్బందికి మామూళ్లు ఇచ్చి వాహనాలు తెచ్చుకోవడం కనా కష్టమే. ఎస్పీ, ట్రాఫిక్ పోలీసుల తీరు మార్చేలా చర్యలు తీసుకోవాల్సి వుంది.

ప్రభుత్వ ఆదాయానికి ఆక్షన్ హాళ్ల గండి!

నెల్లూరు పట్టణంలోని ఆక్షన్ హాళ్ల నిర్వాహకులు నియమ నిబంధనలేవీ పాటించకుండా వ్యాపారాలు చేస్తూ, లాభాలు గడిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. టౌన్‌లోని వివిధ ప్రాంతాల్లో అమ్మ, రాధిక, చందన, దేవీల పేరిట ఆక్షన్ హాళ్లు నడుస్తున్నాయి. ఇక్కడ పాత సామాన్లు అమ్ముతుండడం వల్ల ప్రభుత్వంనుంచి ప్రత్యేక లైసెన్సు, ఆర్‌సి వంటివి పొందాల్సిన అవసరం లేదు. అయితే ప్రభుత్వానికి అమ్మిన వస్తువులపై రెండు శాతం టాక్స్ చెల్లించాలి. కాని నెల్లూరులోని ఆక్షన్ హాళ్లన్నీ సిఎస్‌టి, ఎపిజిఎస్‌టి వంటి సర్టిఫికేట్లు ఏవీ లేకుండా పాతవస్తువుల ముసుగులో కొత్తవస్తువులు అమ్మేస్తున్నారు. ఎవరైనా వచ్చి అడిగితే పాత వస్తువులకు ముస్తాబు చేశామని నమ్మబలుకుతున్నారు. ఇదే గాకుండా చెన్నై నుంచి తెచ్చిన నాసిరకం వస్తువులు కాస్త ఎక్కువరేటు చెప్పి, తగ్గించి ఇస్తూ వినియోగదారులను మోసగిస్తున్నారు. విజయమహల్ గేటువద్ద వుండే దేవి ఆక్షన్ హాలులో అన్నీ కొత్తవస్తువులు అమ్మడం విశేషం. కొత్త వస్తువులు అమ్మి ప్రభుత్వానికి కట్టాల్సిన 15శాతం పన్నును ఎగ గొడుతున్నారు. అయితే తమకు రావాల్సిన మామూళ్లు వచ్చేస్తుండడంవల్ల కమర్షియల్, సేల్‌టాక్స్ అధికారులు ఈ వ్యవహారాన్నే పట్టించుకోవడంలేదు. జిల్లా ఉన్నతాధికారులు కాస్త తీరిక చేసుకొని ఈ వ్యవహారాన్ని పరిశీలించాల్సి వుంది.

లారీలతో పప్పులవీధి వాసుల పాట్లు!

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట పప్పుల వీధిలోని పార్సిల్ సర్వీసు వారితో ఈ ప్రాంతంలో నివాసమున్న వారు పడరాని పాట్లు పడుతున్నారు. పప్పులవీధిలో 15కు పైగా పార్సిల్ సర్వీసుల ఆఫీసులున్నాయి. ఇక్కడకు ఎంత తక్కువ కాకున్నా వంద లారీలు ప్రతినిత్యం లోడింగ్, అన్‌లోడింగ్‌కు వస్తాయి. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు పప్పుల వీధంతా లారీలతో నిండిపోయి వుంటుంది. ఈ వీధి నివాస ప్రాంతం కావడంవల్ల ఇళ్లముందు ఎప్పుడూ నిలిచిపోయి వుంటున్న లారీలతో ఇళ్లనుంచి బయటకు రావాలన్నా,

తొరవ 11వ పేజీలో

దీపావళి షాపింగ్ సంబరాలు
దీపావళికై నిత్య నూతన వెరైటీలు, మార్కెట్‌లో మరెవ్వరూ ఇవ్వలేని అత్యంత తగ్గింపు ధరలు, సరికొత్త స్టాక్‌ల కలయిక
వినూత్న వస్త్రాల వేదిక
చందనకు ఇదే మా స్వాగతం
ఈ సంబరాలలో
కాటన్ చీరల నుండి కంచి పట్టుచీరల వరకు,
సూటింగ్స్ - షర్టింగ్స్ నుండి సఫారీ వరకు,
డ్రస్ మెటీరియల్స్ నుండి చుడీదార్స్ వరకు,
కిడ్స్‌వేర్ నుండి రెడీమేడ్స్ వరకు, బెడ్‌షీట్స్ నుండి ఫర్నిషింగ్స్ వరకు కూడిన వస్త్ర సముదాయం.
డబుల్ తగ్గింపు ధరలు
చందన బ్రదర్స్
లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూమ్
జి.టి. రోడ్, ఫోన్: 323420
నెల్లూరు
WE ACCEPT ALL MAJOR BANK CARDS
Raji Ads, Ph: 327721

బాల కార్మిక నోళ్లు కొట్టి...

ప్రభుత్వం చేస్తున్న చట్టాలు ప్రజలకు ఉపయోగ పడకపోగా ఆ చట్టాలను అడ్డం పెట్టుకొని కొంతమంది అవినీతి అధికారులు కుబేరులై పోతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'చదువుల పండుగ' కార్యక్రమాన్ని అడ్డం పెట్టుకొని బుచ్చి సర్కిల్ లేబర్ ఇన్స్‌పెక్టర్ చంద్రకుమార్ బాల కార్మికులకు చెందవలసిన అపరాధ రుసుమును

ఈ పాపాత్ముడి పని పట్టలేరా?

సైతం దిగ మింగేశారు. బాల కార్మికులను పనిలో పెట్టుకొన్న యజమానులను ముందుగా గుర్తించి, వారిని పనిలో పెట్టుకొన్నందుకు వారికి జరిమానా విధించాలి. ఆ తర్వాత ఈ జరిమానాను పని చేస్తున్న బాల కార్మికుడి పేర ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించాలి. కానీ ఈ మొత్తాన్ని లేబర్ ఇన్స్‌పెక్టర్ యజమానులతో కుమ్మక్కై ఆ జరిమానాను తిరిగి యజమానికి ఇచ్చేసి అందులో తన వాటా కాజేస్తున్నాడు. ఈ విధంగా బుచ్చిరెడ్డిపాళెం, దగదర్తి, సంగం మండలాలలో 50 కేసుల దాకా నమోదు చేశారు. కానీ వీటిలో ఏ ఒక్క బాల కార్మికుడికి నగదు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించిన దాఖలాలు లేవు. 50 కేసులంటే దాదాపు ఐదులక్షల దాకా యజమానులచేత డిడిలు కట్టించి అందులో సగం లేబర్ ఇన్స్‌పెక్టర్ కక్కుర్తి పడ్డట్టు తెలిసింది. బుచ్చిరెడ్డిపాళెం లేబర్ ఇన్స్‌పెక్టర్ మహా ముదురు. ఇంటి నుంచి బయటకు వచ్చాడంటే రెండు వేలు సంపాదిస్తే కానీ ఇంటికి పోడనే పేరు వుంది. గత ఏడాది దీపావళికి షాపుల వాళ్లు టపాసులు పంపించలేదని అప్పటి కప్పుడు షాపులు మూయమని రభస చేయడంతో కొందరు వ్యాపారులు ఈ లేబర్ ఇన్స్‌పెక్టర్‌ను తన్నబోయారు. జిల్లా లేబర్ ఆఫీసర్ గారు ఈ అవినీతి లేబర్ ఇన్స్‌పెక్టర్ పని తీరు గూర్చి విచారణ చేయించాల్సి వుంది.

మోగని వెంకటగిరి ఫోన్...

వెంకటగిరి ప్రాంతానికి సెల్, విల్ ఫోన్‌ల సౌకర్యం కలగానే మిగిలింది. నిన్నటి వరకు వస్త్ర వ్యాపార పరంగా అభివృద్ధి చెందిన వెంకటగిరి వాసులకు సెల్, విల్‌ఫోన్ సౌకర్యం కల్పించటంలో బిఎస్‌ఎల్ ఎన్ వారు విఫలమయ్యారు. వెంకటగిరిలో మంజూరైన సెల్, విల్‌ఫోన్ టవర్ నిర్మాణ పనులను అర్ధాంతరంగా నాలుగు నెలలనుండి ఆపి వేశారు. ఈ పనులు కొనసాగి నిర్మాణాలు పూర్తి

జిల్లావార్తలు

చేసేది ఎప్పుడో తెలియడంలేదు. వల్లిపేడులోని తొమ్మిదవ బెటాలియన్‌లో వున్న ఫోన్‌లు సక్రమంగా పని చేయడం లేదు. బాలాయపల్లిలో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ చెడిపోయినందువల్ల నెల రోజులనుండి వెంకటగిరి నుండి ఫోన్లు పోవడం లేదు. డక్కిలి మండలంలోని ఫోన్‌లు తరచూ పనిచేయడం లేదని వినియోగదారులు వాపోతున్నారు.

బుచ్చిలో నీలిచిత్రాల జోరు

బుచ్చిరెడ్డిపాళెంలో ఇటీవల అశ్లీల చిత్రాల జోరు ఎక్కువయ్యింది. ఈ చిత్రాల మోజులో పడి కొందరు యువకులు వావి వరుసలు సైతం మర్చిపోయి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. ప్రధానంగా బస్టాండ్‌లో ఒక షాపింగ్ కాంప్లెక్స్ మిద్దెమీద వీడియోషాపులో ప్రతినిత్యం మధ్యాహ్నం 12నుంచి 2 వరకు, రాత్రి వేళల్లో 10 నుంచి12 గంటల వరకు నీలిచిత్రాలు ప్రదర్శిస్తున్నారు. 15నిమిషాలు ఉండే ఒక్కక్క షోకు ఒక్కొక్కరి వద్ద 25రూపాయల వంతున వసూలు చేస్తున్నారు. కొందరు యువకులు వీటి మోజులో పడి దొంగతనాలకు సైతం పాల్పడు తున్నారంటే వీటి తీవ్రత అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం బుచ్చిలో ఆరు వీడియో షాపులున్నాయి. వీటిలో మూడు షాపులలో ప్రతిరోజు షోలు వేస్తున్నారు. పోలీసులు ఈ ప్రాంతంలో తిరుగుతున్నా పట్టీ పట్టనట్లుంటున్నారు.

ఆస్పత్రులకు అవినీతి జబ్బు

ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని ధర్మాస్పత్రులకు అవినీతి జబ్బు సోకింది. ఇంతకాలం విధులకు ఎగనామం పెట్టి ప్రైవేటు ప్రాక్టీసు

తొరవ 8వ పేజీలో



టీజీలి మండలం సగుటూరులో రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు కెవిజయరామారావు, చంద్రమోహన్‌రెడ్డి, ప్రక్కన జిల్లా కలెక్టర్ అనంతరాము, ఎమ్మీ గీత, సిసీసటి శారద వున్నారు.

అడుగడుగునా `అన్నల' భయం

ఉదయగిరి ప్రాంతంలో నక్సలైట్ల సంచారం, దారి దోపిడీలు ఇతర వదంతులతో జనం హడలిపోతున్నారు. ఈ వదంతులలో నిజం శాతం ఎంతో ఖచ్చితంగా ఆధారాలు లేనప్పటికీ పుకార్లు మాత్రం అన్ని గ్రామాల్లో షికార్లు చేస్తున్నాయి. గతంలో సీతారాంపురం, మర్రిపాడు ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన నక్సలైట్ల సంచార వదంతులు తాజాగా నియోజకవర్గం మధ్యలో వున్న దుత్తలూరు మండలానికి పాకడంతో ఆ ప్రాంతవాసులకు కంటిమీద కునుకు కరువైంది. ఇటీవల కాలంలో దుత్తలూరు మండలంలోని పిల్లాపేరు వద్దున ఆత్మకూరులో కిడ్నాప్ అయిన చిన్నారి బాలుడు దినేష్‌ను చంపి కాల్చివేయటం, తర్వాత రోజే తెడ్డుపాడు పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు రౌండ్ టేబుల్ సమావేశం కావడం, వెంటనే దుత్తలూరు మండలం రాచవారిపల్లె సర్పంచ్ ఈశ్వర రెడ్డికి ఫోన్‌కాల్ బెదిరింపులు వచ్చాయి. గుర్తుతెలియని వ్యక్తులు అక్కడ తిరుగుతున్నారు; ఇక్కడ సంచరిస్తున్నారనే వదంతులు ఉధృతమై పోవడంతో జనాలు హడలి పోతున్నారు. దీనికి తోడుగా నందిపాడు, మర్రిపాడు జడదేవి ప్రాంతాలు లారీ దోపిడీలతో అట్టుడికి పోతున్నాయి. రాచవారిపల్లెలో సర్పంచ్‌కు ప్రత్యర్థులే ఆవిధంగా ఫోన్‌కాల్ చేశారనే ప్రచారం కూడా వుంది. లారీ దోపిడిదార్లే నక్సలైట్ల మాదిరిగా వ్యవహరిస్తూ అనుమానాలు కలిగిస్తున్నారనే అపోహలు కూడా వున్నాయి. పోలీసులు మరికొంత ఉత్సాహంగా రాత్రుల్లో బీట్ డ్యూటీ చేసి ప్రజలను చైతన్య వంతుల్ని చేస్తే భయం వీడుతుంది. పోలీసులపై నమ్మకం పెరుగుతుంది.

హత్య కేసును నీరు గార్చే యత్నం

ఉదయగిరి సర్కిల్ పరిధిలోని తిమ్మారెడ్డిపల్లెలో గత వారం జరిగిన దేవవరపు పెద్దన్న హత్యకేసును తారుమారు చేసేందుకు సిఐ, ఎస్‌ఐలకు పెద్ద ఎత్తున డబ్బులు ముట్టాయన్న ఆరోపణలతో ఈ ప్రాంతం అట్టుడికి పోతూంది. హత్య జరిగిన రోజు సిఐ, ఎస్‌ఐ వ్యవహరించిన విచిత్ర వైఖరి కారణంగా వారిపై అనుమానంతో పోస్టుమార్టం రోజు ప్రజలు వారిని ఘోరావ్ చేసి తీవ్రంగా విమర్శించారు. హత్య జరిగిన మూడు గంటల వరకు పోలీసుల జాడ లేక పోవటం, వచ్చిన తర్వాత విచారణ పేరుతో వింత వింత ప్రశ్నలు అడగటంతో స్థానికులు పోలీసులపై రెచ్చి పోయారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలలోకి వెళ్తే దేవవరపు పెద్దన్న వారి దాయాదులైన దేవవరపు యర్రయ్య వద్ద ఆరు వేలు అప్పుగా తీసుకొన్నాడు. ఈ డబ్బు ఎంతకీ చెల్లించక పోవటంతో గట్టిగా నిలేశాడు. దాంతో పెద్దన్నకు చెందిన విలువైన పొలాన్ని ఇస్తానని చెప్పాడు. ఇంతలో రేటు ఎక్కువ పలకటంతో పక్కన వారికి ఆ పొలం అమ్మేశాడు. దాంతో కడుపు మండిన యర్రయ్య తిట్ల దండకం మొదలు పెట్టాడు. అందుకు ప్రతిగా పెద్దన్న, యర్రయ్యపై చేయి చేసుకొన్నాడు. ఈ విషయాన్ని యర్రయ్య భార్య విజయవాడలో ఉన్న కుమారుడు నరసింహులు వారి సోదరులకు ఫోన్‌చేసి చెప్పింది. వారు అక్కడి నుండి కారులో హుటాహుటిన బయలుదేరి తిమ్మారెడ్డిపల్లె చేరుకొని దాడిచేసి పెద్దన్నను హత్య చేశారు హత్య చేసిన నరసింహులు వారి సోదరులు వెంటనే పోలీసు స్టేషన్‌కు వెళ్లి హతుడిపైనా బంధువులపైనా రిపోర్టు చేసి సిఐ, ఎస్‌ఐలను ముడుపులతో కట్టడి చేసి, వారు పోలీస్ కస్టడీకి పోకుండా ఆస్పత్రిలో చేరిపోయారు. ఆ తర్వాత ఆలస్యంగా సంఘటనా స్థలానికి వచ్చిన సిఐ విచారణ పేరుతో పెద్దన్న కొట్టినందునే చనిపోయాడని నమ్మకం ఏమిటి ? భయపడి గుండె ఆగిపోయి ఉండవచ్చు కదా? లేక ఇతర కారణాలతో చనిపోయి వుండవచ్చు కదా? అంటూ ప్రశ్నిస్తుండగా మధ్యలో మానినవారు అలాకాదు ఇలా జరిగిందని చెప్పబోయినా వారిపై చిందులు వేసి మీ కులం ఏమిటి? చనిపోయిన వారిది మీది ఒకటే కులమా? కాకుంటే నీకు తెలియదు 'పో'. నాకు కనిపించ వద్దంటూ గద్దించారు. దీంతో అనుమానాలు పెంచుకొన్న గ్రామస్తులు ఇంటికి వంద రూపాయలు చందా వేసుకొని ఉదయగిరి వెళ్లి ఆందోళనా

ఉదయగిరిలో క్షణ క్షణం భయం

తొరవ 12వ పేజీలో

THE UNDISPUTED LEADER

KING AMONG CEMENTS

Priya Cement

43 / 53 / Coastal King / Super Grade Cement

నెల్లూరు వుబ్బళ్ళు

కలకరేట్ గోడ నిర్మాణం నిధులు దుర్వినియోగం

కలక్టరేట్‌లో తూర్పుమైపున కొడిమేర దెబ్బతిన్న ప్రహరీగోడ నిర్మాణానికి లక్షరూపాయలకు పైగా ఖర్చు పెట్టినట్లు బిల్లులు తయారు కావడం చూసి ఇక్కడ పనిచేసే వుద్యోగులంతా అవాక్కవు తున్నారు. కలెక్టరేట్ ముందు ఏర్పాటు చేసిన లాన్, పూలకుండీల పేరిట కూడా పెద్ద మొత్తాన్ని దిగమింగారట. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్వో పనిచేసే చోట వారి కళ్లముందు కన్పడే పనులకు ఎక్కువ మొత్తాలు కోట్‌చేసి బిల్లులు తీసుకోవడం విడ్డూరమే?

వర్షం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం మూలంగా జిల్లా వ్యాప్తంగా మంగళ, బుధ, గురువారాల్లో చిరు జల్లులు కురిశాయి. శుక్రవారం మధ్యాహ్నం నుంచి నెల్లూరు టౌన్‌లో మంచి వర్షం పడింది. సోమశిలలో ప్రస్తుతం 13.5టిఎంసిల నీరు నిల్వ వున్నా, ఇంకా నీరువచ్చి చెరితేగాని రబీ పంటకు నీరు విడుదల చేయవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం జరిపిన వెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనంత రాముకు సూచించారు. కడప, కర్నూలు జిల్లాల్లో వర్షం పడితేనేగాని సోమశిల నిండదు. ఆ జిల్లాల్లో వర్షం పడాలని భగవంతుని ప్రార్థిస్తూ కూర్చోవడం మినహా రైతులకు మరో మార్గం కనపడడం లేదు.

ఆఫీసుల మరమ్మత్తుల డబ్బు స్వాహా?

నెల్లూరు పట్టణంలోని ఆర్టీఓ, ఎమ్మార్వో ఆఫీసుల్లో తగినన్ని సౌకర్యాలు లేనందున, వాటిని సమకూర్చుకోమని హైదరాబాద్‌లోని సిఎల్‌ఆర్ కార్యాలయం కొంతమేర నిధులు మంజూరు చేసింది. అటు ఆర్టీఓ, ఇటు ఎమ్మార్వో కార్యాలయంలోగాని చిన్నపాటి పని చేయకుండానే ఈ నిధులు మొత్తం స్వాహాచేశారంటున్నారు. ఈ కార్యాలయ అధిపతుల సమాధానమేమిటో?

ఇంగ్లీషు రాదన్న కలెక్టర్

నెల్లూరు పట్టణాభివృద్ధికి మంజూరైన డిపిఓడి నిధుల మ్యాట్రిక్స్ పరిశీలనకు 23తేది కలెక్టర్, గోల్డన్ జూబ్లీ హాల్‌లో మునిసిపల్ కౌన్సిలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు ఆసక్తికరమైన సంఘటనలు చోటు చేసుకొన్నాయి. కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేసిన సమావేశమన్న విషయం మర్చిపోయి మునిసిపల్ సమావేశం మాదిరిగానే మ్యాట్రిక్స్ సరిలేవంటూ కొన్ని లర్లు గందరగోళం చేసిపారేశారు. ఛైర్మన్ డొంగ బిల్లులు వ్రాసుకొని మునిసిపల్ నిధులు దిగమింగిన విషయం వైస్ ఛైర్మన్ సందానిబాషా ప్రస్తావించడంతో, మండిన ఛైర్మన్ అనురాధ ఆయనను ఏక వచనంతో సంభోదించారు. దీంతో రెచ్చిపోయిన సందానిబాషా మీరు నన్ను 'వాడు' అని వ్యాఖ్యానించి నందువల్ల మిమ్మల్ని 'ఒసేయ్' అని అనగలను. కానీ ఛైర్మన్ పదవికి గౌరవం ఇచ్చి వదిలేస్తున్నానని చెప్పాడు. కొన్సిలర్లు ఇష్టమొచ్చినట్లు మాట్లాడు తుండడంతో వీరిని సర్ది బెట్టేందుకు ప్రయత్నించిన కలెక్టర్ అనంతరాము విఫలమై ఈ మాటలు నేను వినలేను బాబోయ్ అంటూ ఆయన కూర్చొన్న కుర్చీని వెనక్కి తిప్పుకొని కొత్త పద్ధతిలో వారికి తన నిరసన తెలియజేశారు. ఆ తర్వాత కూడా కొందరు కౌన్సిలర్లు తెలుగులో కాకుండా బట్లర్ ఇంగ్లీషు మాట్లాడు తుండడంతో ఆయన జోక్యం చేసుకొని మనది శ్వేత భాష అమలులో వుండే ప్రాంతం కాదు. నాకు ఇంగ్లీషు భాషలోని లోతులు అంత బాగా తెలియవు. దయచేసి తెలుగులో మాట్లాడమని కౌన్సిలర్లకు చురక అంటించారు. బుద్ధుంటే మరోసారి నెల్లూరు కౌన్సిలర్లతో సమావేశం కానని కలెక్టర్ చెబుతుండడం వినిపించింది. మొత్తానికి ఈ సమావేశం తాలుకు గందరగోళం నుంచి తీరుగోను కలెక్టరుకు రెండు రోజులు పట్టింది. నెల్లూరు కౌన్సిలర్లా, మజాకానా ?

లక్ష దోపిడి చేశారు - దొరికి పోయారు!

నెల్లూరు బాలాజీనగర్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో నివాస ముంటున్న న్యాయవాది శాస్త్రిని నేర చరిత్ర వున్న షకీలా, లక్ష్మీరెడ్డి తుపాకీ చూపించి లక్షరూపాయలకు చెక్కు వ్రాయించుకొని డ్రా చేసుకొని, పుడాయించే ప్రయత్నంలో కాలం కలసిరాక దొరికిపోయింది. కర్ణాటక రాష్ట్రం కోలార్‌బిల్లా గోల్డ్‌మైన్స్ ప్రాంతానికి చెందిన శాస్త్రి కొన్నాళ్ల క్రితం నెల్లూరు వచ్చి మార్బుల్ వ్యాపారం ప్రారంభించారు. శాస్త్రికి వున్న కొన్ని బలహీనతల వల్ల ఒక పాదుపులక్ష్మి లీడరు ఆయనతో కలసి వుండేది. ఇదే అపార్ట్‌మెంట్ కింది పోర్షన్‌లో షకీలా, లక్ష్మీరెడ్డి అనే ప్రేయసీ, ప్రియులుండే వారు. లక్ష్మీరెడ్డికి కొన్ని రైల్వే దొంగ తనాల్లో ప్రమేయ ముండడంతో విజయ వాడ జైల్లో వుండేవాడు. దీంతో శాస్త్రి చూపులు షకీలా మీద ప్రసరించ డంతో ఆమె అతని వద్ద తెలివిగా ఐదు వేలు తీసుకొని, లక్ష్మీరెడ్డిని బెయిల్‌పై విడుదల చేయించుకొని నెల్లూరు వచ్చింది. మేడ మీదున్న శాస్త్రిగారి దొంగ చూపులగూర్చి చెప్పింది. గురువారం శాస్త్రిని తన అపార్ట్‌మెంట్‌కు షకీలా పిలవడంతో ఆయన హుషారుగా వచ్చాడు. ఇదే అదనుగా లక్ష్మీరెడ్డి అతని కణతకు తుపాకీ గురిపెట్టి లక్షరూపాయల చెక్కును షకీలా పేరిట వ్రాయించుకొని బ్యాంకుకు వెళ్లి డ్రా చేసుకొని, పారిపో యేందుకు ట్రైట్వీస్టేషన్ వెళ్లగా శాస్త్రి వీరి నుంచి తప్పించుకొని పోలీసులకు ఫోన్‌లో ఫిర్యాదు చేయడంతో వారు హుటా హుటిన ట్రైట్వీస్టేషన్‌కు వచ్చి పటీలను పట్టుకో గలిగారు. కాని ఆమె ప్రియుడు లక్ష్మీరెడ్డి లక్షరూపాయల్లో, నలభై వేలు తీసుకొని పుడాయించాడు.

మాడరన్ ఐ హాస్పిటల్ ప్రారంభం

నెల్లూరు పొగతోటలో కంటి చికిత్సను హైటెక్ పద్ధతుల్లో చేసేందుకు అవసరమైన అన్ని హంగులు ఏర్పాటు చేసి కట్టిన మాడరన్ 'ఐ' హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌ను 25తేది మధురైలోని అరవింద్ ఐ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.విజయ లక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హెచ్.రంగనాథ్, పి.మధుసూధన శాస్త్రి, పి.వెంకటేశ్వర్లు, ఎం.శ్రీని వాసన్, కెఎన్‌జి.హెబ్బార్, రత్నం గ్రూపు సంస్థల అధినేత కెవి.రత్నం, ముంబై వ్యాపారవేత్త ఓ.శేషగిరిరావు, గుడ్ లక్ డైమండ్స్ అధినేత డిఎం.జైన్ పాల్గొన్నారు. కంటివైద్యంలో మంచి హస్తవాసి గల డాక్టర్‌గా క్షణం తీరిక లేకుండా వుండే పిఎల్.రావు, ఆయన శ్రీమతి భారతి, మిత్రుడు ఓ.గోపాలకృష్ణ ఈ హైటెక్ ఆస్పత్రి బరువు బాధ్యత మోస్తారు. సదాశయంతో వారు ప్రారంభించిన మాడరన్ 'ఐ' హాస్పిటల్ నేత్ర వైద్యంలో నూతన పోకడలతో కంటి రోగుల అభిమానం పొంది, అభివృద్ధి చెందాలని మనసారా కోరుకొంటున్నాం.

పాదుపు పండుగ

రాష్ట్ర ప్రభుత్వం హామీగా వుండే చిన్న మొత్తాల పాదుపు సంస్థలో ప్రజలు

తొరవ 7వ పేజీలో

వరివిత్తనములు

జిలకర మసూరి (BPT 5204) మరియు M.T.U - 1010 (ఫౌండేషన్ సీడ్ నుండి తయారు కాబడినవి) నా వద్ద అమ్మకమునకు కలవు.

వాడా వేణుగోపాలరెడ్డి

ముత్తకూరు

ఫోన్లు: 377554
377354



ఉత్తరక్రియలు

మా యింటి దైవం

శ్రీ కూకటి చంద్రశేఖరరెడ్డి గారు

18.10.2002తేది శుక్రవారం పరమ పదించారు.

ఉత్తరక్రియలు

30.10.2002 తేది బుధవారం

నెల్లూరు పాగతోట గాంధీనగర్‌లోని వారి స్వగృహమున జరుగును.

బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

...కుటుంబ సభ్యులు

శ్రీ కూకటి చంద్రశేఖరరెడ్డి గారు

సణుగుడు

* ముఖ్యమంత్రి వచ్చిపోయినా మార్పులేదు
* మసీదు మీద మరొక భవంతి ఎందుకు?

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల్లూరుకు వచ్చి పోయినా జిల్లా తెలుగు దేశం అసమ్మతి వాదులలో మార్పు లేదు. మంత్రి చంద్రమోహన్‌రెడ్డికి అసమ్మతి ఎమ్మెల్యే పంచకానికి మధ్య పోరు యథాప్రకారం కొనసాగుతూనే వుంది. ఒక రకంగా చెప్పాలంటే ఈ పర్యటనలో అది మరి కొంచెం ఎక్కు వయ్యిందని కూడా భావించవచ్చు.

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంత్రి పదవి స్వీకరించిన నాటి నుంచి జిల్లాలోని తతిమా తెలుగు ఎమ్మెల్యే లంతా ఆయన్ను మంత్రిగా గుర్తించేది లేదని చెప్తున్నారు. అదే ప్రకారం నడుస్తు న్నారు. ఒక్క పరసా రత్నం మాత్రం మొదట మొదట వీరితో కలవలేదు; ఇటీవల ఆయన కూడా అసమ్మతి గూటిలో చేరి పోయాడు. ఇప్పటి వరకు అందరి అభిప్రాయం - ఎప్పుడో ఒక ప్పుడు ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని, అందరిని పిల్పించి, గద్దించి సర్ది పెడతా డని. ఆయన నెల్లూరు వస్తే ఇదొక ప్రత్యేక కార్యక్రమంగా జరుగుతుందని భావించారు. అయితే ఈ పర్యటనతో ఆ భ్రమలు తీరి పోయాయి. ఆయన సమక్షంలోనే బహిరంగంగా తమ వైఖరిని పునరుద్ఘాటించారు ఎమ్మెల్యేలు. ఆయన వినేటట్లే చెణుకులు విసిరారు. అయినా ఆయన మాత్రం చూసీ చూడనట్లు వుండి పోయాడే తప్ప వారిని వారించలేదు; సర్దుకోమని చెప్పలేదు.

దీని అర్థం - మంత్రి పక్కలో బల్లెం వలె అసమ్మతి కొనసాగాలని ముఖ్యమంత్రే కోరుకుంటున్నాడా? ఏమో చెప్పలేము. చంద్రబాబు దేనికైనా తెగు వైన వాడు. పార్టీలో ఇట్లా వర్గాలు వుం డడం ఆయనకు ఇష్టం లేకపోతే ఇంత కాలం ఈ సమస్యపై ఆయన ఎందుకు స్పందించడం లేదు? ఒక్కసారి కూడా ఎందుకు మాట్లాడడం లేదు? తన ఎదురుగానే తన తమ్ముళ్లు తలా ఒక కుంపటి వెల్గించుకుంటే అభ్యంతరం పెట్టడం లేదెందు వల్ల? తిరుపతిలో స్థానిక ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తి, మునిసిపల్ ఛైర్మన్ శంకరరెడ్డి గిల్లికజ్జాలు పెట్టుకోవడం చూసి ఎంతో కలత చెందా

డోలేంద్ర

రాయన. రాష్ట్ర పార్టీ తరఫున ఒక సమ న్వయ కమిటీ వేసి, ఇద్దరిని పిల్పించి, గంటల పర్యంతం మాట్లాడి, ఇద్దరికి సర్ది చెప్పి, చేతులు కలుపుకునేటట్లు చేశాడు. అదే పని నెల్లూరులో ఎందుకు తల పెట్టడం లేదు?

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తాను మంత్రిగా వున్నంత కాలం సవతి పోరు తోనే కాపురం చేయక తప్పదని ఈ పర్యటనతో రుజువై పోయింది. అసమ్మతి ఎమ్మెల్యే పంచకానికి కూడా ఇక పట్ట పగ్గాలు వుండవల్సిన అవసరం లేదు.

***

జిల్లా కోర్టు సమీపంలోని మసీదు మీద పెద్ద భవంతి నిర్మిస్తున్నారు. కాలువ పోరంబోకు భూమి ఆక్రమించి అక్రమంగా కట్టిన మసీదు ఇది. ఆ స్థలం కోర్టు లోపలకు వెళ్లే దారిగా వాడు కోవాలని న్యాయవాదులు సన్నద్ధాలు చేసుకునే సమయంలో కొందరు ముస్లింలు రాత్రికి రాత్రి స్థలం ఆక్ర మించి, మసీదు కట్టేశారు. ఎన్ని రోజుల ముందు పథకం వేశారో, ఎందరు కూలీ లను పెట్టారో గాని సాయంత్రం ఖాళీగా వుండిన స్థలంలో చందమామ కథలో వలె తెల్లారేసరికి మసీదు వెల్సింది అక్కడ. అప్పుడే దీనిపై న్యాయవాదులు అభ్యంతరం చెప్పారు; చిన్న పాటి ఆందోళన కూడా చేశారు. అయితే ఆ స్థల ఆక్రమణదారులు తమ ప్రయత్నా నికి మతం రంగు పులిమి టౌన్ అంతా అలజడి సృష్టించారు. తమకు ఓట్లు రావాలి తప్ప, పూరు వల్ల కాదు అయితే మాత్రం నష్టం ఏమిటని భావించే రాజ కీయవాదులు వారికి పూర్తి మద్దతు పలక డంతో పాపం న్యాయవాదుల ఆందోళన విఫలమైపోయింది.

ఇంత వరకు బాగానే వుంది. మసీదు నిర్మించింది ప్రార్థనల కోసం మాత్రమే. అందుకు ఇప్పుడున్న భవనం చాలు. న్యాయవాదుల ఆందోళన విర మణ తర్వాత దాన్ని చాలా విస్తరిం చారు. కాలువ స్థలంతో పాటు, పక్కనే వున్న రామ్‌సన్స్ భవనం స్థలంలో కూడా జొరబడ్డారు. అంతటితో సంతృప్తి చెంద డం న్యాయం. ఇప్పుడు దాని మీద మూడు అంతస్థుల భవంతి కట్టడం దేని కోసమో దాని నిర్వాహకులకే తెలియాలి. వారు ఏ కథ విన్పించినా అది మత పరమైన కార్యక్రమాలకు మాత్రం కాద న్నది నిజం. బాడుగలకు ఇచ్చి, ఇత రత్రా రాబడి పెంచుకునే ప్రయత్నం మాత్రమే ఇది. ప్రభుత్వ స్థలం ఆక్ర మించి ప్రార్థనా స్థలం కట్టడమే ఒక తప్పు; దేముడి పేరు చెప్పి దానిపై ఆదాయం పొందాలనుకోవడం పెద్ద తప్పు. కలెక్టర్ గారు ఈ నిర్మాణాన్ని పరిశీలించి, నిర్వాహకులకు నచ్చ చెప్పి తక్షణం దాన్ని నిల్పడం అవసరం. ఆ ఇరుకు స్థలంలో అంతపెద్ద భవంతి కడితే కోర్టు కార్య కలాపాలకు ఆటం కంతో పాటు, ట్రాఫిక్ కూడా ఇబ్బంది పడవల్సి వస్తుంది. చట్ట వ్యతిరేకంగా, నిబంధనలు తుంగలో తొక్కి, తన పేరుతో వ్యాపారం చేయడం అల్లా మాత్రం సమ్మతిస్తాడా చెప్పండి?

కోర్టు ప్రకటనలో సవరణ

18.10.2002 జమీన్‌రైతు 5పేజీ నెల్లూరు 1వ అడిషనల్ జడ్జి వారి కోర్టు ప్రకటనలో సూట్ నెంబర్లు పొరపాటుగా ప్రింట్ చేయలేదు. అవి E.P.No:100/2001, O.S.No:51/98గా చదువుకోమని మనవి.

చింతా శ్రీరామమూర్తి
డిక్రీహోల్డరు అడ్వకేటు

అన్నీ ప్రముఖ కంపెనీల మందులు లభించును

వివేకా మెడికల్స్

పొగతోట, నెల్లూరు
ఫోన్: 327691



ఉత్తరక్రియలు

కపటమెరుగని కారుణ్యమూర్తి
మా ఆప్తబంధువు, హితుడు

కేశన బాబురావు

(బాబన్న - ఇనమడుగు)
21.10.2002తేది మద్రాసులో స్వర్గస్తులైనారు.

పెద్దకర్మ: 31.10.2002తేది గురువారం మద్రాసు, పూనమల్లిలో జైన్ సత్రమునందు జరుగును. కావున అందరికీ తెలుపడమైనది. వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తూ...

దిగురుపాటి కొండయ్య - దుప్పటి ఏడుకొండలు - బిమ్మలపల్లి నాగేశ్వరరావు - బిమ్మలపల్లి దుర్గారావు - బిమ్మలపల్లి వెంకటేశ్వరరావు - దుప్పటి నవకోటి సుంద్రా మోహన్‌రావు - పరుచూరు పరంధామయ్య - దిగురుపాటి మాల్యాద్రి

కుమారులు

కేశన మధు - కేశన సునీల్

నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ కొరవ

తమ డబ్బు దాచుకొని ఆకర్షణీయమైన బహుమతులు పొందవచ్చునంటున్నారు పొదుపుసంస్థ స్పెషల్ తహసీల్దార్ అరుణ కుమారి. అక్టోబర్ 21తేది నుంచి నవం బర్ 30తేది వరకు ఐదువేలకు మించి పొదుపు చేసిన వారికి బహుమతులు పొందే అవకాశం వుందంటున్నారు. రాష్ట్ర స్థాయిలో లక్ష, 50వేలు, 10వేలు, 5వేలు, ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రోత్సాహక బహుమతులుగా, జిల్లా స్థాయిలో 20వేలు, 10వేలు, 5వేలు, వేయిరూపాయలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా డ్రా తీసి ఇస్తా మంటున్నారు. నెలసరి ఆదాయపథకం, కిసాన్ వికాసపత్రం, భవిష్యనిధిఖాతా, నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్స్, పోస్టాఫీస్ టైం డిపాజిట్ ఖాతాల్లో ప్రజలను పొదుపు చేసుకోమంటున్నారు.

వేమారెడ్డి వెంకటశేషమ్మ పరమ పదించారు

మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్రకాంగ్రెస్ నాయకుడు నేదురుమల్లి జనార్దనరెడ్డి మేనత్త వేమారెడ్డి వెంకట శేషమ్మ 24తేది వాకాడులో పరమపదించారు. ఆమె వయస్సు 102సంవత్సరాలు. జనార్దన రెడ్డి తండ్రి తరంలో చిట్టచివరి వ్యక్తి ఆమె. 11మంది సోదరి, సోదరుల్లో చివరి వ్యక్తియైన వెంకటశేషమ్మ 102సంవత్సరాల పరిపూర్ణ ఆయుష్షు అనుభవించారు. స్వర్గీయ పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఆమె సోద రుడు. వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆమె చెల్లెలు కుమారుడు. ఆత్మీయురాలిని కోల్పోయిన వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి.

మరణం

నెల్లూరు, పెద్దరైతు కుటుంబీకుడు, అజాత శత్రువుగా పేరుగాంచిన కూకటి చంద్రశేఖరరెడ్డి (73) 18తేది మరణిం చారు. ఆయనకు భార్య ఇద్దరు కుమా రులు, కుమార్తె వున్నారు. వీరి కుటుం బానికి మా సానుభూతి.

మొగమాటం

మొదటి పేజీ కొరవ

ఏడాది అన్ని నీళ్లు వచ్చే అవకాశం లేదు కాబట్టి, మనకు నీటి బొట్టు కరువై పోతున్నది. ఈ అన్యాయాన్ని ప్రశ్నించ డంలో మన రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. కనీసం ఒక్కసారి కూడా కర్ణాటక ప్రభుత్వంతో మన అధికారులు కాని, మంత్రులుకాని చర్చలు జరపడం లేదు. తమిళనాడు వలె మనం కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించి వుంటే కొంత నీళ్లు వచ్చేవి. కొంత కాకుంటే కొంత భాగంలోనైనా పంటలు పండి వుండేవి. ఇంత కీలకమైన విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తు న్నదో అర్థమే కాని విషయం. ఈ సమ స్యపై రాజకీయ ఏకాభిప్రాయం సాధన కూడా చేతకాలేదు ప్రభుత్వానికి. కృష్ణా నీళ్లను సంబంధించి తలా ఒక మాట మాట్లాడుతున్నారు నేతలు. ఈ అనైక్య తను ఆసరాగా తీసుకొని కర్ణాటక ప్రభు త్వం మన రైతాంగానికి తీరని అన్యాయం చేస్తున్నది.

ముఖ్యమంత్రి

2వ పేజీ కొరవ

ఎందువల్లనో అది సాధ్యం కాలేదు. ఆ నేపథ్యంలో ఇప్పుడు మళ్లీ ముఖ్య మంత్రికి గుబులు మళ్లిందేమోనన్న అను మానం కల్గించింది ఈ పర్యటన.

కాళ్ల దగ్గర రాజీనామా!

మనకే కాదు, ఛైర్మన్‌గారికి కూడా ఈ సందేహం కల్గుతూంది; అందువల్ల ఆమె రమేష్‌రెడ్డితో కలిసి పక్కరోజే హైద రాబాద్ రైలెక్కారు. ముఖ్యమంత్రిని కలిసి ఆయన కాళ్ల దగ్గర తన రాజీనామా పత్రం పెడతానని, మీరు వుండమంటే వుంటాను, లేదంటే వెళ్లిపోతాను, నన్నిట్లా వేపుక తినడం మాత్రం బాగా లేదని ముఖాన అడిగేస్తాను అని అనుచ రులకు చెప్పి వెళ్లారామె. కాని రెండు రోజులు ఎదురు చూసినా ముఖ్యమంత్రి వారిని కలవడానికి ఇష్టపడలేదు. దానితో గమ్మునా తిరిగి వచ్చేశారు.

మొత్తానికి ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందన్నట్లు ముఖ్యమంత్రి ఆకస్మిక పర్యటన ఛైర్మన్ పరువు తీయ డానికి మాత్రం పనికి వచ్చింది.

వీధి పాలు

2వ పేజీ కొరవ

వరకైతే కలెక్టర్లు, ఇతర పున్నతాధికారులు మంత్రులు చెప్పిన మాట వినడం లేదని ఫిర్యాదు వస్తే పెద్దగా పట్టించుకునే వాడు కాదు. కాని ఇటీవల మారిన రాజకీయ పరిస్థితులలో మంత్రులను నొప్పించే నిర్ణయాలు తీసుకోలేక పున్నా డాయన. దానితో అంత బహిరంగంగా అధికారులందరూ, మంత్రులు చెప్పిన మాట వినాలని ఆదేశించాడు. అయితే ముఖ్యమంత్రి చెప్పినా ఒక కలెక్టర్ కూడా అందుకు సిద్ధంగా లేరు.

ఈ బహిరంగ ప్రకటనల వల్ల ప్రభుత్వం పరువు పోయింది. మంత్రులు, అధికారుల మధ్య సయోధ్య లేకుండా పరిపాలన ఎట్లా సాగుతుంది?

In the Court of the (M.A.C.T.) District Judge:: Nellore

E.P.No. 1/99 :: O.P.No. 64/1991

1. కోలగట్ల ఆదిశేషయ్య
2. కోలగట్ల కౌసల్యమ్మ... డిక్రీహోల్డర్లు

Vs

1.ఎస్.లలిత... జె.డి.ఆర్

వేలం ప్రకటన

యిందుమూలంగా తెలియజేయడమేమనగా క్రింది షెడ్యూలు దాఖలా క్లైమ్ సైతనపరచిన E.P. లోకీ వసూలు నిమిత్తం 8-11-2002తేది కోర్టులో ఉదయం 10.30 గంటలకు బహిరంగ వేలము వేయబడును. పాటలో పాల్గొనదలచిన వారు పాల్గొనవచ్చును.

ఆస్తిషెడ్యూలు

నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కోవూరు సబ్‌రిజిస్ట్రేషన్, కొడవలూరు మండలం కొడవలూరు గ్రామంలో వుండే మాగాణి భూమి

పట్టానెం.	సర్వే నెం.	విస్తీర్ణం
339	40/3	2.00 సెంట్లు
	37	0.72
	36/4	0.55
	36/3	0.28
	35	0.23
		ఎ 3.78ట్లు

సైతనపరచిన ఎ3.78సెంట్లు మాగాణి భూమికి హద్దులు తూర్పు పిడబ్ల్యుడి భూమి, దక్షిణం: పారుదల కాలువ, పడమర సిద్దారెడ్డి శ్రీదేవమ్మ స్థలం, ఉత్తరం: సిద్దారెడ్డి శ్రీదేవమ్మ మాగాణి భూమి.

డిక్రీహోల్డరు విలువ: రూ. 1,50,000/-
జమీనా విలువ: రూ. 1,89,000/-

పులి బలరామయ్య
డిక్రీహోల్డరు వకీలు

Padmavathi Ads. Ph: 339500

In the Court of the Addl. Senior Civil Judge:: Nellore

S.C.No: 136/2002

M/s. Shriram Chits (P) Ltd., Nellore-II, rep.by its Branch Manager... Plaintiff

Vs

K. Sudhakar and Ohters... Defendents

D1 To. Kunapu Reddy Sudhakar S/o. Venkaiah, K7 Block, Police Quarters, Dargamitta, Nellore.

D3 To. Ega Rangaiah, S/o. Chengaiah, Police Constable No:1967, District Police Office, Dargamitta, Nellore.

నోటీసు

పై నెంబరున వాది మీ మీద చిట్ బ్యాలెన్స్ బాకీ మొత్తం రాబట్టుకొనుటకు గౌరవనీయులైన పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. ఈ దావాలో మీకు నోటీసు నిమిత్తం 6.11.2002 తేదికి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10.30గంటలకు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గాని గౌరవనీయులైన పైకోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 6.11.2002

పి.సురేంద్ర బి.కాం.బి.యల్.
వాదితరపు అడ్వకేట్, నెల్లూరు

Nandi Ads. Ph: 332093



స్వామియే శరణం అయ్యప్ప

మా వద్ద అయ్యప్ప దీక్షకు కావలసిన మాలలు, పంచెలు, డాలర్లు, ఇరుముడి వస్తువులు మొదలగు అన్నియు దొరుకును. మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు.

ప్రొప్రైటర్ **ఆదూరి రవి**

సునీల్ ఆటో జెరాక్స్ & STD, ఆంధ్రాబ్యాంక్ వీధి, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా. ఫోన్:73486

నైరుతి `స్ట్రిక్ట్' ఈశాన్యం బెస్ట్!!

* వాస్తులో నైరుతి ఈశాన్యాల గురించి చెబుతూ నైరుతి మరణ ఈశాన్యం జననం అన్నారు. మరికొంత స్పష్టంగా పూర్వకంగా చెప్పరూ?!

డా. శైలజాకిరణ్ తిరుపతి

నైరుతి దోషాల్ని క్షమించదు - ఈశాన్యం కనికరిస్తుంది. ప్రకృతి పరంగా చూడండి. ఈసారి నైరుతి రుతుపవనాలు శైతాంగాన్ని మోసం చేశాయి. ఈశాన్య రుతుపవనాలు పరిస్థితి ఈ జనకంగానే వుంది. అంచేత అలా అన్నాను. నైరుతి దోషాల ప్రభావం వేగంగా వుంటుంది. ఈశాన్య ప్రభావం నెమ్మది. ఈ కారణం వల్లే అంటాను. నైరుతి కఠినం, `ఈశా

వాస్తు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 338159

వాస్తు సందేహాలకు పాయసం సుబ్రహ్మణ్య మహర్షి పత్రికాముఖంగా సమాధానాలిస్తారు. ప్రశ్నలు పంపవలసిన చిరునామా -

ఆచార్య సుబ్రహ్మణ్యమహర్షి,
c/o జమీన్‌రైతు,
పాగతోట సెంటర్, నెల్లూరు - 1

* దక్షిణ, పశ్చిమాల్లో ఎత్తుగా వుంటానికి శాస్త్రీయ కారణాలు చాలా వున్నాయి - సామాన్య కారణం ఏమిటంటే అక్కడ నీరు నిలువ వుండదు -ఆరోగ్య వాతావరణం వుండదు. పైగా దక్షిణపు గాలి మంచిది. అందువల్ల పడక గదుల్ని అక్కడ ఏర్పాటు చేయాలి.

* ఏ యే తిథుల్లో ఏయే సింహ ద్వారాల్ని ప్రతిష్ఠించ కూడదు. వివరంగా చెప్పండి?

తిరునగరి వెంకటేశ్వర్లు విజయవాడ

పూర్ణిమ మొదలు కృష్ణాష్టమి వరకు తూర్పుద్వారం గృహాన్ని, అష్టమినుంచి చతుర్థి వరకు ఉత్తర ద్వార గృహాన్ని, అమావాస్య నుంచి శుక్లాష్టమి వరకు పశ్చిమ ద్వార గృహాన్ని శుక్లనవమి నుంచి శుక్లచతుర్థి వరకు దక్షిణద్వార గృహాన్ని నిర్మించ కూడదు.

* వాస్తు యంత్ర ప్రతిష్ఠను కొందరు ఆధునికులు తిరస్కరిస్తున్నారు, ఎంతవరకూ న్యాయం?

ఉమామహేశ్వరి ఒంగోలు

పాతను కొత్తతరం ఎప్పుడూ తిరస్కరిస్తూనే వుంటుంది. అయితే పాత అచ్చపు బంగారం -కొత్త కాకి బంగారం!

* పూజా ప్రక్రియలు ఇంటి `పీడనలను' ఎంతవరకూ తొలగిస్తాయి - వాస్తు ఈ అంశాన్ని అంగీకరిస్తుందా?

ప్రతిమా సుబ్రహ్మణ్యం విజయవాడ



వర్ధమాన సమాజం

రేబాల శంకరరెడ్డి స్మారక సాహిత్య సభలో ప్రధాన వక్త మహోపన్యాసకులు డా॥ గరికపాటి నరసింహారావును సన్మానిస్తున్న రేబాల బాబురెడ్డి, శిఖామణి మల్లికార్జునయ్య, ప్రక్కన వర్ధమాన సమాజం అధ్యక్షులు వెంకురెడ్డి వున్నారు.

న్యం నవనీతం' అని!

* ఈశాన్యం శంఖుస్థాపన తర్వాత ప్లాను మార్చుకోవచ్చా?

నారాయణయ్య పైడి పెనుగొండ

ఈశాన్య శంఖుస్థాపన చేసినచోట ఈశాన్యం పిల్లర్‌గాని, గోడగాని రావాలి. అట్లాంటప్పుడు ఎన్ని మార్పులు జరిగినా పర్వాలేదు.

* `గృహపీడ' వుంటే ఏం చేయాలి?

జనగాం లక్ష్మి బెంగుళూరు

ఈ పరిస్థితులలో ఇంట్లో అన్ని విధాలుగా `చిడిముడి'గా వుంటుంది. శాస్త్రయుక్తంగా `మత్స్య యంత్రాన్ని' పూజా మందిరంలో ఏర్పాటు చేయాలి. ఏ పరిస్థితుల్లోనూ యంత్రాల్ని పూడ్చకూడదు.

* దక్షిణ ప్రాంతం ఎత్తుగా ఎందుకుండాలి? పడక గదుల్ని అక్కడే ఎందుకు ఏర్పాటు చేయమన్నారు?!

అట్ల కుమారరెడ్డి నాయుడుపేట

నిష్ణాతుడైన వ్యక్తి చేసిన పూజ `గృహపీడల్ని' తప్పక తొలగిస్తుంది! మంత్రం `బీజాక్షరం' సమన్వితం - భగవదారాధన ఎప్పుడు జరిగినా అభిలషనీయమే! `పీడనలకు' శక్తిపూజను వాస్తుశాస్త్రం నిబద్ధిస్తున్నది.

* గృహ ప్రవేశాలు ఏయే నక్షత్ర సమయాల్లో చేయాలి?

అన్నపూర్ణ కీర్తిక గుంటూరు

యజమాని నామ నక్షత్రాలను బట్టి ఈ సమయాలను శాస్త్రజ్ఞులు నిర్ధారిస్తారు - అయితే సామాన్యంగా చిత్త, ఉత్తర, ధనిష్ఠ, శతభిష, మిత్ర, పునర్వసు నక్షత్ర సమయాల్లో చేసే గృహప్రవేశం సర్వ సౌభాగ్యాలనిస్తుంది.

* గోడల ఎత్తును గూర్చి ఎట్లా నిర్ణయిస్తారు ? శాస్త్రాలేమి చెప్పాయి?

డా. మిత్ర విశాఖపట్నం

మీరు సూచించిన గ్రంథాలు కేవలం తంజావూరు సరస్వతీ మహల్‌లో మాత్రమే వున్నాయి. గోడల ఎత్తు, ఇంటి దిశల్ని, కోణాల్ని, పునాదుల్నిబట్టి నిర్ణ



నెల్లూరు లయన్స్ క్లబ్ నవాబుపేటలోని జివిఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. ప్రక్కన మునిసిపల్ వైస్ ఛైర్మన్ సంధానిబాష, సన్నపురెడ్డి పెంచలరెడ్డి వున్నారు.

జిల్లావార్తలు

5వ పేజీ కొరవ

యిస్తాం - పునాది ఎత్తుకన్నా తక్కువ వుంతకూడదని శాస్త్రాలు చెబుతున్నాయి.

* గృహాలకు వాస్తు దోషాలు రాకుండా ఉండాలంటే ఏమి చెయ్యాలి?

దోర్నాదుల లక్ష్మీప్రసన్న ఉదయగిరి

గృహారంభం నుంచి గృహం పూర్తి అయ్యేంత వరకు గృహాన్ని వాస్తు శాస్త్ర జ్ఞుడి పర్యవేక్షణలో వుంచాలి. తప్పదు!

* వాస్తు పురుషుని `నాభి' స్థానం అంటే ఏమిటి ?చెప్పండి.

కనకమహాలక్ష్మి ద్వివేదుల చెన్నై

స్థలాన్ని తొమ్మిది భాగాలు చేసి మధ్య మూడు భాగాలలోని రెండు పాదాలను వదలి మిగిలిన భాగాన్ని `వాస్తు పురుషనాభిస్థానం' అంటారు.

చేసుకోవటమో లేక స్వంత వ్యాపారాలు చూసుకోవటమో, లేక బద్ధకించి ఇంట్లో కాలక్షేపం చేయడమో చేస్తున్న వైద్యులు వారి సిబ్బందికి కొత్తరకమైన డబ్బు సంపాదన జబ్బుసోకి ప్రజల్ని, ప్రభుత్వాన్ని, రోగుల్ని యిబ్బందులపాలు చేస్తున్నారు. వైద్య సిబ్బంది పని చేసే చోటనే నివాసముండాలని ప్రభుత్వం ఎన్ని ఆదేశాలు జారీ చేసినా అమలు చేసే నాథుడే లేకుండా పోతున్నారు. ప్రజలకు, రోగులకు, కుటుంబ నియంత్రణ పాటించే వారికోసం కేటాయించిన డబ్బు అనినీతి జబ్బు సోకిన వైద్యులు మందుబిళ్లలు మింగినట్లు మింగేస్తున్నారు. ఉదయగిరి మండలంలోని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యుడు నెలకు ఒకరోజు కూడా విధులకు రావటంలేదు. ఈయన అనాదిగా ఇక్కడే వుద్యోగం చేస్తుండడం, పైగా స్థానికుడు కావటంతో రాకపోయినా అడిగే వారెవరనే ధీమాలో ఉన్నాడు. ఆస్పత్రి అభివృద్ధికి సంబంధించి దాదాపు 25వేలు, సుఖీభవ, సాంఘిక సంక్షేమం క్రింద రెండవకాన్పు గర్భిణీలకు చెల్లించే ఐదు వందలు రూపాయల పద్దులో వచ్చిన దాదాపు 40వేల రూపాయలు గుట్టుచప్పుడు కాకుండా నొక్కేసి బొక్కసం నింపుకొన్నాడు. అలాగే నర్రవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా వైద్యురాలు అందరికన్నా ఒక ఆకు ఎక్కువ చదివింది. ఆస్పత్రికి కేటాయించిన నిధులు, సిబ్బంది విధులు గురించి వివరాలు అడిగినవారిని నీవు ఏమైనా మా పైఅధికారివా? నీకు ఎందుకు చెప్పాలి, మరెక్కడా సమస్యలు లేవా; ఈ ఆస్పత్రిలోనే సమస్యలు కనిపించాయా? అంటూ ఎదురు తిరుగుతుంది. ఈ ఆస్పత్రికి టిఏ అలవెన్స్‌గా 36వేలు, అడ్వయిజరీ కమిటీకి 15వేలు, గర్భిణీ స్త్రీలకు పరిహారం క్రింద 80వేలు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ డబ్బు, ఈ ఏడాది జనవరి నుంచి జూన్‌లోపు విడుదల కాగా జూలైలోపు నిధులన్నీ ఖర్చుచేసి పంపిణీ చేసినట్లు రికార్డులు సృష్టించి సొమ్ము చేసుకొన్నారనే ఆరోపణలున్నాయి. ఆరోగ్యశాఖ ఉన్నతాధికార్లు తక్షణమే నర్రవాడ, గండిపాళెం ఆస్పత్రుల రికార్డులు సీజ్ చేసి విచారణ జరిపితే నిజాలు నిగ్గు తేలుతాయి.

షుగర్ ఫ్యాక్టరీ ఎదుట రైతుల ఆందోళన

పొదలకూరు మండలంలోని గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం గత రెండేళ్లనుంచి షుమారునాలుగు కోట్ల రూపాయల బకాయిలు చెల్లించక పోవడంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చెరకు రైతులు ఫ్యాక్టరీ ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలోపే బకాయిలు చెల్లించే వారని, ఈ సంవత్సరం అక్టోబర్‌నెల గడుస్తున్నా బకాయిలు చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు 25వేల నుంచి రెండులక్షల వరకు బకాయిలు చెల్లించాల్సివున్నా, ఆందోళన చేస్తున్న రైతులకు ఫ్యాక్టరీ యాజమాన్యం సమాధానం యివ్వలేదు. ధర్నాలో పాల్గొన్న రైతుల నుద్దేశించి మాజీ ఎమ్మెల్యే జక్కా వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విదేశాలనుంచి చక్కెర దిగుమతి చేసుకోవడం తప్పని, మనదేశంలో చక్కెర నిల్వలు ఎక్కువగా వున్నాయన్నారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రమణారెడ్డి, సిపిఎం నాయకులు చంద్ర రాజగోపాల్, మాలకొండారెడ్డి, ఎడ్లుల ప్రసాద్, ఐఎఫ్. రాజాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉదాత్త భావాలతో విలసిల్లిన `కిటికీ'

గౌరాబత్తిన నీలకంఠం అప్పుడప్పుడు రచించిన వచన కవితలను ఒక గ్రంథంగా "కిటికీ" అనే పేరుతో వెలువరించారు. దీనిలో 44కవితలున్నాయి. వీటిలో కొన్ని కవితలు పత్రికలలో ప్రచురించ బడ్డాయి. ఈ గ్రంథాన్ని డా. అద్దేపల్లి రామమోహనరావు "కవిత్వపు కిటికీ" లోంచి కనిపించే జన జీవన చిత్రాలు" అనే శీర్షికతో పరిచయం చేశారు. పెరుగు రామకృష్ణ `ఒక్కక్షణం' అన్న మకుటంతో ప్రశంసించారు. కవిత్వాన్ని ఎందరో ఎన్నో విధాల నిర్వచించారు.

ఒక దృశ్యాన్ని పరికించినపుడు కవి మన స్పందనచే జనించే భావ పరంపరే కవిత్వం. వ్యక్తి అనుభవం సార్వ జనీన స్థాయిని వ్యాపింపజేయడమే కవిత్వం. ఈ నిర్వచనాలకు ఈ కవితా సంపుటి చక్కని మాదల. ఈ కవితలు సున్నితమైన పద బంధాలతో ఉదాత్త భావాలతో విలసిల్లుతున్నాయి. రచనా విన్యాసం భావ ప్రకటనా సౌలభ్యం పుష్కలం.

తొలి కవిత `ప్రియభాంధవి'. ఈ కవితలో కవి తన అర్ధాంగి `శ్రీదేవి'కి కైమోడ్పు లర్పిస్తాడు. అర్ధాంగి బాధ్యత, అంతర్లీన అనురాగ విశ్లేషణ ప్రకటితం. కవి వృద్ధాప్యం జీర్ణ పత్రంలో చివురు మెరుపును గమనించారు. `తోడు' అనే కవితలో `కవిత' విశ్వమోహినిగా కరుణా మూర్తిగా సుందరిగా భాసిస్తుంది.

ప్రియబాంధవి-భార్య; తోడు-కవితాసుందరి. ఈ రెండు కవితలు ప్రక్కప్రక్కనే చోటు చేసుకొన్నాయి. అలవోకగా బాహ్య స్పర్శలకు అర్ధాంగి - అంతరంగ స్పందనకు కవితాసుందరి ప్రతీకలు. "కలల తోరణం "లో వలపులోతై నగవు వెన్నెలై;కనులకాంతి రేఖలై; పలుకు తేనెల సోనలై వికసిస్తాయి. వార్ధక్యంలో వాడని ఈ పదబంధాలు అపూర్వం. "మావూరి బావి" ఈ కవితలో కవి కొన్ని శతాబ్దాల క్రితం ఊరి నడిబొడ్డున నిలిచిన మంచినీటి బావి చుట్టూ చేరిన పల్లెపడుచుల కమనీయ దృశ్యం ఊహించి వర్ణిస్తారు. ఊరి సమాచారం - ఇంటి గుట్టు - బావిచుట్టూ వికసిస్తాయి. కవి దృష్టిలో బావిదగ్గర పగలే పండు వెన్నెల కాసినట్లుండేది. ఈ వర్ణన అత్యంత రమ్యం. `కిటికీ'అన్న కవితలో ప్రకృతిలో పిచ్చుకల ఆనందహేల, ఇంటిలో వ్యక్తుల రుసరుసలు వర్ణించబడ్డాయి. పిచ్చుకల రోదలో-పిచ్చిరోదలో అనురాగం - ద్వేషం చోటు చేసుకొన్నాయి. ఈ కవితా సంపుటిలో ప్రతి కవిత హృదయం గమం. చదువ తగ్గది కవితా సంపుటి.

గ్రంథసమీక్ష

కిటికీ
వచన కవితా సంకలనం
రచయిత
గౌరాబత్తిన నీలకంఠం
సమీక్షకుడు
దుగ్గిశెట్టి వేంకటరమణయ్య
ప్రతులకు: శ్రీమతి జి.శ్రీదేవమ్మ,
ప్లాట్‌నెం: 17, 3వ వీధి, కావేరి నగర్, ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు-4
వెల: రూ25/-

కరిష్మాతో అభి "షేక్"

గ్లామర్ నటిగా హిందీ పరిశ్రమలో ఒక ఊపు ఊపిన కరిష్మాకపూర్‌కు ప్రేమ పిచ్చి పట్టింది. మాటింగులు ఎగ్గొట్టి జూనియర్ అమితాబ్ అభిషేక్ బచ్చన్‌తో చెట్టాపట్టాల్ వేసుకొని తిరుగుతూంది.

హైదరాబాదు సినిమా వార్తలు

ఈ విధంగా తిరుగుతున్న వీళ్లిద్దర్నీ చూసి ఈడూ జోడు బాగా కుదిరిన జంటలా వున్నారంటుండేసరికి కరిష్మా అసలు ఎవర్నీ పట్టించు కోవడంలేదు. అభిషేక్ ప్రేమలో వున్న మత్తేమిటో కాని అతనెక్కడ వుంటే కరిష్మా అక్కడ ప్రత్యక్షమవుతుంది. అభిషేక్ ముంబాయిలో వుంటే అక్కడికి, ఢిల్లీతో పాటు లండన్‌కు కూడా వెళ్లిపోతుంది. ఈ మధ్య ఎల్‌ఓసి షూటింగ్ కోసం ఢిల్లీ వెళ్లిన అభిషేక్ వెనుకనే 'నిన్ను చూడకుండా వుండలేనంటూ' వెళ్లింది. అమితాబ్‌కు అరవై ఏళ్లు నిండిన సందర్భంగా వారం పదిరోజుల క్రితం తిరుమలకు కుటుంబ సమేతంగా వస్తే, వారితో కరిష్మా కూడా వచ్చింది. అభిషేక్ సోదరి శ్వేతను కూడా కరిష్మా లైన్‌లో పెట్టుకొని అన్నివిధాలుగా అభిషేక్ తనను వీడిపోకుండా జాగ్రత్తలన్నీ తీసుకొంటూంది.

ఎవరికి వాళ్లే పైకిరావాలి

తండ్రి, కొడుకులు హరికృష్ణ, ఎన్టీఆర్, శివరామరాజు ఆడియో ఫంక్షన్‌లో కలసి పాల్గొన్నారు. ఈ సభలో హరికృష్ణ ఆవేశంగా మాట్లాడారు. ఎన్టీఆర్‌ని మేమెవరం పట్టించు కోవడం లేదని, ఏ కాకిని చేశామని రకరకాల పుకార్లు పుట్టించారు. అదంతా అబద్ధం. ఎవరికివారు స్వయంశక్తితో ఎదగాలి. ఈ విషయం నేను మొదటి నుండే చెబుతున్నాను. నా తండ్రి రామారావుగార్ని పరిశ్రమకు ఎవరు తీసుకొచ్చారు. ఎవరు వెన్నుతట్టి నడిపించారు? ఎవరి సహాయ, సహకారాలతో పైకివచ్చారు? ఒంటరిగానే వచ్చారు. ఒంటరిగానే పోరాటం చేశారు. బాలకృష్ణ హీరోగా ఎలా ఎదిగాడు? మా నాన్నగారు ఎప్పుడైనా నా

తరువ 11వ పేజీలో



'పిలిస్తే పలుకుతా' చిత్రంలో విజయచందర్

సిగ్గు అంటే ఏమిటండీ?

మాజీ ప్రపంచ సుందరి సుస్మితా సేన్ డేర్ అండ్ డెవిల్ హీరోయిన్. వాట్‌మెయిల్ సృష్టికర్త సబీర్ భాటియాతో ఆమె కలసి తిరుగుతూంది. సుస్మితా వేలుకి ఈ మధ్య చాలా విలువైన ఉంగరం ధరించి వుండడంతో, అందరూ సబీర్ తనిచ్చాడంటున్నారట. ఈ విషయం ఆమె చెవికిసోకి ఇంకా నయం జార్జిబుష్ ఇచ్చాడన్లేదు. నేను కష్టపడి సంపాదించుకొన్న నా డబ్బుతో ఈ వుంగరం కొనుక్కున్నాను. ఇందులో ఎవరివాటా లేదు. అందుకే ఈ క్రెడిట్ ఎవరికీ యివ్వను. ఈ మధ్య మా ఫ్రెండ్స్ బ్యాచ్‌తో కలసివస్తే డాన్స్ చేశాను. మీకు తెలుసో లేదో, మగాళ్లతో ముచ్చట్లాడడమంటే నాకు భలే ఇష్టం. సిగ్గేమిటో నాకు తెలియదు. నా ప్రేమికులను ఎప్పుడూ దాచను. మగాళ్ల గూర్చి ఊహాగానాలు చేయడమంటే ఇష్టమే అవన్నీ చెప్పి మీకు బోర్ కొట్టించడం ఇష్టం లేదని చెప్పింది.

ఇక వెనుక కూర్చోవాలి

వాస్తవాన్ని గుర్తెరిగి అంగీకరిస్తే ఏ వ్యక్తికైనా హుందాతనం వస్తుంది. తెలుగు, హిందీ చిత్రాల్లో నటించిన హీరోయిన్ రవీనా టాండన్ ఇక తమ తరం వాళ్ల వెనుక సీట్లో కూర్చోవలసిన సమయం ఆసన్నమైందంటూంది. కొత్తతరం వచ్చేసింది. ఇక్కడ ఎవరి ప్రతిభనూ అణచలేం, చంపేయలేం.

సుస్మితా సందేహం

ఇప్పుడు మేం మా వయస్సుకు తగ్గ పాత్రల్ని చేస్తేనే గౌరవంగా వుంటుంది. రెండు జడ పిలకలేసుకొని కాలేజికి వెళ్లే అమ్మాయిలా నన్ను చేయమంటే చేయలేను. చేసినా చూడ్డానికి బాగుండదు. ఇటువంటి పాత్రలు కరీనా కపూర్ చేయాలి. అందుకే నేనిప్పుడు నా ట్రాక్ మారుస్తున్నాను చూడండంటూంది రవీనా.

పశ్చిమ, దక్షిణాల్లో చిగురించిన ప్రేమ

ప్రేమకు ఎల్లలు లేవు. చిరంజీవి సరసన అంజి చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న నమ్రతా శిరోద్కర్, బాలీవుడ్ దర్శకుడు మహేష్ మంజ్రేకర్‌తో చాలా చనువుగా తిరిగేది. అప్పట్లో వీళ్లిద్దరి మధ్య ప్రేమ రాజ్యమేలుతుందనేవారు. ఇప్పుడు రోజులు మారాయి. ఇప్పుడామె మనసులో మహేష్ లేడు. మాధవన్ వచ్చి చేరాడు. సఖి చిత్రం ద్వారా దక్షిణ భారతీయుల అభిమానాన్ని పొందిన మాధవన్, నమ్రతా కల్సి 'దిల్ ప్యార్ క్యార్' చిత్రంలో నటిస్తున్నారు. సినిమా సెట్లో ఈ జంట దగ్గర దగ్గరగా కూర్చొని తుళ్లితుళ్లి పడుతూ ముచ్చట్లాడుతున్నారు. పశ్చిమ, దక్షిణ ప్రాంతీయులైన నటుల మధ్య చిగురించిన ప్రేమ ఎన్నాళ్లు సాగుతుందో చూడాలి?

బిపాషా సినీ తమాషా

బిగ్ బి అమితాబచ్చన్ ప్రక్కన హీరోయిన్‌గా నటించే అవకాశం ఎవరికైనా వస్తే ఎగిరి గంతేస్తారు. కాని బెంగాలీ భామ, అందాలబొమ్మ బిపాసా బసు మాత్రం అటువంటి అవకాశాన్ని తిరస్కరించడం చర్చనీయాంశమయ్యింది. సంచలన చిత్రం 'చాందినీ బార్' తీసిన మాధుర్ బండార్కర్ తాజాగా 'పోలీస్ ఫోర్స్' పేరుతో ఓ చిత్రం తీస్తున్నాడు. ఈ చిత్రంలో అమితాబ్ సరసన బిపాషా బసును నటించమని కోరాడట. ఈవిడగారు 'ఎస్...నో' చెప్పక దర్శకుడ్ని తన ఇంటిచుట్టూ తిప్పించుకొని చివరికి సారీ అంటూ మెల్లగా చెప్పిందట. అసలు విషయమేమిటంటే అమితాబ్‌తో ప్రస్తుతం విక్రమ్‌భట్ తీస్తున్న 'ఐత్‌బార్' చిత్రంలో బిపాషా, అమితాబ్ కూతురిగా నటిస్తూందట. అందులో కూతురిగా చేస్తూ ఇందులో ఇప్పుడు ప్రియురాలిగా నటించలేను. నేనంతటి టాలెంట్ వున్న నటిని కాదంటూంది. ఆత్మీయుల దగ్గర మాత్రం అమితాబ్‌కు ప్రియురాలిగా నటిస్తే నన్ను ఓల్డ్ హీరోయిన్ అంటారు; అందుకే నటించలేదని రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తుంది.

మహేష్‌బాబు శ్రీమతి ఇలా వుండాలట!

తన కెరీర్‌ను మల్చుకొనే విషయమై బిజీగావున్న మహేష్‌బాబును పెళ్లెప్పుడు చేసుకొంటారంటే మరో ఐదేళ్లవరకు దాన్ని గూర్చి ఆలోచించే ప్రశ్నే లేదన్నారు. అయితే తనకు కాబోయే భార్య ఎలా వుండాలో మాత్రం వివరించారాయన. జీవితంలో క్రమశిక్షణ ప్రాధాన్యత తెలిసిన అమ్మాయై వుండాలి. ఏ

అమితాబ్ సరసన నటించను తిరకాసు

విషయంలో నైనా తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా చెప్పగలిగి వుండాలి. వీటన్నిటికి మించి మా వాళ్లందరితోనూ కలసిపోయే మనస్తత్వం అవసరం. ఎలాంటి ఇగో ఫీలింగ్స్, హిపోక్రసి లేకుండా వుండాలి. అపురూప సౌందర్యవతి అవసరం లేదు. మా ఇద్దర్నీ చూసి ఈడూజోడూ బావుంది అంటేచాలు. అన్నింటికి మించి మా అమ్మను బాగా చూసుకొనే అమ్మాయి కావాలి. కాని ఇటువంటి అమ్మాయి ఇప్పటివరకు తనకు తారసపడలేదన్నాడు - మహేష్‌బాబు.

నువ్వే - నువ్వే - భలే భలే

త్రివిక్రమ్ శ్రీనివాస్ తొలిసారి "స్వయంవరం" చిత్రానికి సంభాషణలు వ్రాసి ఆ తర్వాత నువ్వే కావాలి, చిరునవ్వుతో, నిన్నే ప్రేమిస్తా, నువ్వు నాకు నచ్చావు చిత్రాలకూ వ్రాసి సత్తా వున్న రచయితగా పేరు తెచ్చుకొన్నాడు. ఇప్పుడు, రవికిషోర్ నిర్మించిన "నువ్వే-నువ్వే" చిత్రంతో దర్శకుడుగా మారాడు. ఈ చిత్రానికి అయనే కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు కూడా వ్రాశాడు. ఆయనలోని రచయిత ఉత్తమ సాహిత్య విలువలతో, భావ పరంపరల కార్యరూపంతో చిత్రానికి ప్రాణం పోశాడు. సంభాషణలైతే అందరిని అలరిస్తాయి.

కథ ఒక సాధారణమైన ప్రేమకథ. ఈ సాధారణ కథకు దర్శకుడు కథనం పేర్చుతో, భావాల కూర్పుతో, సన్నివేశాల కూర్పుతో, కథ తీరును మార్చివేశాడు. కథలో నిమగ్నమైన మూడు ముఖ్యమైన పాత్రల స్వరూప స్వభావాలను ఉన్నత ప్రమాణాలతో రూపొందించడంతో కథ బలాన్ని పుంజుకుంది.

కథా పరంగా రుషి (తరుణ్) అంజలి (శ్రియ) అనే అమ్మాయిని ప్రేమిస్తాడు. ఇద్దరూ ఒకే కాలేజీలో చదువు తుంటారు. రుషి, ఒక మధ్య రకం కుటుంబీకుని (చంద్రమోహన్) కుమారుడు. అంజలి కోటీశ్వరుని (ప్రకాష్ రాజ్) కూతురు. రుషి మంచిభావాలు కలవాడు. రాగమయమై విలసిల్లుతున్న ప్రకృతి సామ్రాజ్యాన్ని ఒక విందుల విడిదిగా చేసుకోవాలనుకొంటాడు. ప్రకృతి

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

చిలికి పాలవెన్నెల వెలుగులో సముద్రపు అలల కోలాహలంలో, సముద్రపు ఒడ్డున నిలుచుని గుమ్మటంలా ముద్దులొలికే ముద్దుగుమ్మలాంటి తన ప్రియురాలిని ముద్దు పెట్టుకొని ఆమె సాంగత్యంతో స్వర్గలోకంలో విహరించాలన్న భావన అతనిలో స్ఫురిస్తుంది. అంతే, వెంటనే బంగారుగొలుసు తాకట్టు పెట్టి అంజలితో విమానమెక్కి, హైదరాబాద్ నుంచి ముంబై చేరుకుంటాడు. అక్కడ సముద్ర తీరాన తన కమ్మని కోరిక తీర్చుకొని సాయంకాలానికి విమానంలో హైదరాబాద్ తిరిగొస్తాడు. అది తెలుసుకున్న అంజలి, తండ్రి వెంటనే ఆమెకు తనకు నచ్చిన వాడితో పెళ్లి చెయ్యాలనుకుంటాడు. అందుకు అంజలి అంగీకరించదు. అంజలి తండ్రి రుషికి డబ్బిచ్చి అంజలిని మరచి పొమ్మంటాడు. రుషి తండ్రిని నానా విధాలా అవమాన పరుస్తాడు. కొన్ని ఘర్షణల తర్వాత నా ప్రియుడు "నువ్వే" అంటూ అంజలి ధైర్యంగా ముందుకు సాగుతుంది. అదే విధంగా నా ప్రియురాలు "నువ్వే" అంటూ రుషి ముందుకు సాగుతాడు. వారి ప్రయత్నం ఫలిస్తుంది.

మామూలుగా ఆస్తి అంతస్తుల మధ్య వ్యత్యాసం రుషి, అంజలి ప్రేమకు ఆటంకంగా మారకుండా, అభిప్రాయాల మధ్య, వ్యక్తిత్వాలమధ్య బేధాలు ప్రేమకు ఆటంకంగా చూపటం బాగుంది. అంజలిపై రుషి ప్రేమ బలంగా పనిచెయ్యటం, అంతకుమించి తండ్రి ప్రేమానురాగాలు

తరువ 11వ పేజీలో

6వ వర్ధంతి



షేక్ గాసుజాన్ బేగం

జననం : 1.5.1956
మరణం : 24.10.1996

యిలియాస్ (మరిది)
నూర్‌జహాన్ బేగం (మరదలు)

గాసుజాన్!

నువ్వు నిండైన చిరునవ్వుతో పలుకరిస్తున్నప్పుడు, నువ్వు స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు అందిస్తున్నప్పుడు, నువ్వు మా అభిమానాన్ని కోరుకొంటున్నప్పుడు

అదంతా శాశ్వతమేనని తలచాము, కానీ క్రూరమైన భగవంతుడు అతిక్రూరంగా మాకు శిక్ష విధిస్తాడని ఊహించ లేకపోయినాము.

గాస్ జాన్ నీ జీవితకాలం చిన్నదే అయినా నీ సంసార సహకారం గొప్పదని భావిస్తున్నాము.

యస్. మహబూబీ బాషా (భర్త)
రఫీ, లియాన్ (కుమారులు)
రెహనాబేగం(కుమార్తె) కాలీబీబి(అత్త)
రెహమాన్ (మరిది కుమారుడు)

వారఫలాలు

తే||26.10.2002 నుంచి 1.11.2002వరకు వృషభంలో చంద్రుడు మిథునంలో శని కర్కాటకంలో గురుడు కన్యలో తులారాశిలో రవి,శుక్రులు వృశ్చికంలో కేతువు మిథున, కర్కాటక, సింహ రాశులలో సంచారము

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పాదం)

ఆదాయ, వ్యయాలు సమానంగా సాగుతాయి. కుటుంబ విషయాలు సమస్యలుగా భావించి బాధపడతారు. సోదరులతో విభేదాలు రావచ్చు. అనుకున్న పనులు కొనసాగడంలో ఆలస్యం. కొత్త వ్యాపార ఆలోచనలు సాగుతాయి. పెట్టుబడి రంగాలకు అవకాశాలు తక్కువ. రాజకీయ వర్గాలకు ప్రగతి. ఉద్యోగులకు స్థానమార్పులు. అధికారుల సహకారం. శుభకార్య ప్రయత్నాలు అనుకూలించడం. విద్యాప్రగతి బాగుంటుంది.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2పాదాలు)

పనుల వత్తిడి ఎక్కువ. మనస్తిమితం సరిగా ఉండదు. రాబడి కూడా తగ్గుతుంది. ఖర్చులు, ప్రయాణాలు పెరుగుతాయి. శుభకార్య ప్రయత్నాలు అనుకూలించవచ్చు. రుణ [illegible] స్థానం పొందుతారు. ఉద్యోగులకు అదన[illegible] బాధ్యతలు పడటం, రాజకీయ వర్గాలకు మంచి ప్రాబల్యం. దూరప్రాంతాల నుండి వర్తమానం పొందడం, కుటుంబ ముఖ్యులకు అనారోగ్యం, వాణిజ్య అవకాశాలు పోవడం జరుగుతుంది. విద్యాప్రగతి బాగుంటుంది. అధికారుల సహకారం బాగుంటుంది.

మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

పనులు ముందు వెనుకలుగా, అలస్యంగా సాగుతాయి. అన్నిరంగాల వారికి ఆదాయం బాగుంటుంది. కండర నరాల రుగ్మతలు బాధిస్తాయి. క్రయవిక్రయాలలో లాభాలు, సిరాస్తుల ఆదాయం పొందుతారు. కుటుంబ సౌఖ్యం, విద్యా ప్రగతి బాగుంటుంది. ఉద్యోగులకు బాధ్యతలు పెరగడం, అధికారులతో సన్నిహితంగా మెలగడం, దూర ప్రయాణాలు, వస్తువులు కొనడం జరుగుతుంది. నిరుద్యోగులకు అవకాశాలు తక్కువ.

కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

మనసు అందోళనగా ఉంటుంది. కుటుంబంలో మనస్పర్థలు ఏర్పడవచ్చు. రాబడి ఖర్చులకు సరిపోతుంది. అప్పు తీసుకొన్నవారు మిమ్మల్ని ఇబ్బంది పెడతారు. సోదరవర్గానికి ఆరోగ్య లోపం కలుగవచ్చు. అనుకున్నంత సులభంగా పనులు జరగవు. ఉద్యోగులకు అధికారులకు ప్రభుత్వం వల్ల సమస్యలు ఏర్పడవచ్చు. వాణిజ్యపరంగా అవకాశాలు లభించినా మరల వెనుకబడగలవు. వారం మధ్యలో ప్రయాణాలు, మిత్రుల నుండి శుభవార్తలు వినడం జరుగుతుంది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

వ్యాపార, వ్యవసాయ రంగాలలో లాభాలుంటాయి. మనస్సుకు స్థిమితం తక్కువగా ఉంటుంది. డబ్బు వ్యవహారాలు, న్యాయస్థాన వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. ఉద్యోగులకు స్థానమార్పులు, మంచి సమర్థత ఉంటుంది. అధికార విధినిర్వహణలో అపనిందలుంటాయి. రాజకీయ వర్గాలకు విమర్శలు పెరుగుతాయి. బంధువుల నుండి ఆదరణ ఉంటుంది. వారంమధ్యలో మీకు ఆనారో[illegible]ంది. విద్యాప్రగతి సామాన్యం.

కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

ఆర్థిక స్థితిలో అభివృద్ధి కనపడుతుంది. ఆదాయం పెరుగుతుంది. పనులు పాధించుకోవడానికి ఇతరులకు మిట్ట చెప్పగలరు. ఉద్యోగ, వ్యాపార అవకాశాలు లభిస్తాయి. ఆరోగ్యం జాగ్రత్త. వాహన రిపేర్లు, ఎన్ని గాయాలు తగులగలవు. వారంలో పన్నిహితులకు రుగ్మతలుంటాయి. రుణాల సమస్యలు పరిష్కారానికి వస్తాయి. కొత్త రుణాలు పొందగలరు. విద్యాగ్రహి బాగుంటుంది. అధికారవర్గ సహకారం, శుభకార్య నిర్ణయాలు, బంధు మిత్రుల కలయిక జరగవచ్చు.

పంచాంగం

తేది 26 శనివారం నుంచి శుక్రమౌఢ్యమి ప్రారంభం.

తేది 1 శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం.

అక్టోబర్ తిథులు
ఆశ్వీయుజ బహుళ

తేది 26	శని	పంచమి సా 6.35గంలకు
తేది 27	ఆది	షష్టి సా 6.38గం.లకు
తేది 28	సోమ	సప్తమి సా 6.10గం.లకు
తేది 29	మంగళ	అష్టమి సా 5.10గం.లకు
తేది 30	బుధ	నవమి సా 3.50గం.లకు
తేది 31	గురు	దశమి ప2.05గం.లకు
తేది 1	శుక్ర	ఏకాదశి ప 12.10గం.లకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.

తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

పెట్టుబడి అవకాశాల పరిధి పెరుగుతుంది. అన్ని రంగాల వారికి ఆదాయం బాగుంటుంది. కుటుంబంలో కొద్దిపాటి విభేదాలు, అపార్థాలు ఏర్పడగలవు. పలుకుబడికి, పనులు సాధించుకొనడానికి అదనపు ఖర్చులుంటాయి. ప్రయాణాలు పెరిగి వ్యాపకం పెంచుకుంటారు. ఉద్యోగవర్గాలకు ఆశించే అవకాశాలుంటాయి. శుభకార్య నిర్ణయాలు జరుగగలవు. వస్తు, వాహనాల కొనుగోలుంటుంది. రాజకీయ వర్గాలకు నాయకత్వ బాధ్యతలు ఎక్కువ కాగలవు. విద్యాప్రగతి బాగుంటుంది.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

పనులు జరగక, తలచినది వేరే విధంగా జరిగి మనస్తిమితం పరిగా ఉండదు. బంధువియోగ, అనారోగ్య వార్తలు వింటారు. న్యాయస్థానపరమైన అభిశంసనలు, రావలసిన డబ్బు అందక ఇబ్బందులు పడతారు. రాజకీయ విమర్శలు ఎక్కువ కాగలవు. అందరికి సహాయపడి పనిచేస్తారు. అధికారవర్గాల వారు గాని, ఉద్యోగులుగాని ప్రభుత్వం వల్ల ఇబ్బందులు పడతారు. శుభకార్య ప్రయత్నాలు, పెట్టుబడి, వాణిజ్య ప్రయత్నాలు నిలబడిపోవచ్చు. ప్రముఖులను కలుసుకుంటారు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

కుటుంబ సభ్యులతో విభేదాలు, కుటుంబ సభ్యులొకరికి అనారోగ్యం ఉంటుంది. అల్పులవల్ల నష్టపడటం, సహచరులతో, సేవకవర్గంలో తగాదాలురావచ్చు. రాజకీయ వర్గాలకు బాగా ప్రాబల్యం, గుర్తింపు ఉంటుంది. ఉద్యోగులు అసంతృప్తి చెందుతారు. అనుకోని ఖర్చులు పైనబడగలవు. వారం ప్రారంభంలో అనారోగ్యం వుంటుంది. విదేశీయాన అవకాశాలు, ఉద్యోగావకాశాలు ఆలస్యం కాగలవు. ఆదాయం బాగుంటుంది. దైవకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4పాదాలు, శ్రవణ ధనిష్ఠ 1,2పాదాలు)

కుటుంబ వ్యవహారాలు, చిన్న చిన్న సమస్యలు మనస్సులో దాచుకొని దర్పంగా ఉండగలరు. ఆర్థికస్థితి బాగుంటుంది. సహచర భాగస్వామికి ఆరోగ్య లోపం ఉంటుంది. వాణిజ్య, పెట్టుబడి రంగాలలో అవకాశాలు లభిస్తాయి. వారం మొదట్లో అల్పులతో తగాదాలు. వస్తువ్యవహారాలు జరగకపోవడం జరగవచ్చు. అధికారులతో మీ వ్యవహారం బాగానే ఉంటుంది. శుభకార్యాలు నిర్ణయించడం కావచ్చు. ఇతరులనుండి ఆహ్వానాలు అందడం, ప్రయాణాలుంటాయి. విద్యాప్రగతి బాగుంటుంది.

కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

తీసుకొనే నిర్ణయాలు, చేసే పనులలో జాగ్రత్త చూపండి. శరీర గాయాలు, రుణాల పనులలో తగాదాలు, పనులు జరగక ఆందోళన ఉంటుంది. బంధువర్గ అనారోగ్య వార్తలు వింటారు. అధికారులతో విభేదాలు రాకుండా జాగ్రత్తపడాలి. రాజకీయ మాలిన్యంలో చిక్కుకొనవచ్చు. కుటుంబ సభ్యుల, బంధువుల సహకారం లోపించవచ్చు. ఆదాయ, వ్యయాలు సమానంగా ఉంటాయి. ఆరోగ్యం సరిగా ఉండదు. అనుకోని ప్రయాణాలు, స్థానమార్పులుంటాయి. విద్యాప్రగతి సరిగా ఉండదు.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

వ్యవసాయ, వ్యాపార రంగాలలో రాబడి తగ్గడం, విస్తరణావకాశాలు తగ్గడం, ఇచ్చి పుచ్చుకోవడంలో నష్టపోవడం జరగవచ్చు. చుట్టు జరిగే సన్నివేశాల వల్ల మనస్తిమితం తక్కువ. అనుకున్న పనులు జరగవు. ఉద్యోగులకు అధికారుల వల్ల బాధలుంటాయి. కోర్టు వ్యవహారాలలో ఆశించినదానికి భిన్నంగా జరగడం, రుణ సౌకర్యాలు లభించుట, ప్రయోజనం లేని ప్రయాణాలు ఉంటాయి. బంధుమిత్రుల సందడి ఉంటుంది. విద్యాప్రగతి బాగుంటుంది. ఇప్పుడే కొత్త పనులు తలపెట్టకుండటం మంచిది.

జనవాణి

3వ పేజీ కొరవ

పలువురు రాజకీయ నాయకులు సమస్య కొరకు అప్పుడప్పుడు లేవనెత్తు తుంటారు. ఈ ప్రాంతంలో ఈ సమస్య పరిష్కారం కావాలంటే నిర్దాక్షిణ్యంగా ఆక్రమణలు తొలగించాలి. ఈ ఆక్రమణలన్నీ రాజకీయ అండతో జరిగినవని మరచి పోకూడదు. వీరందరికీ పునరావాసం కల్పించి ఆక్రమణలను తొలగిస్తే బాలాజీనగర్ డ్రైనేజి సమస్య పరిష్కారమై పోతుంది. ఆర్భాటపు ప్రకటనలు ఈ సమస్యను పరిష్కరించలేవు.

నెల్లూరు *టి.వి. నారాయణ*

ఆలయాన్ని అపవిత్రం చేసిన నాయకులు

తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి నిబంధనలను తుంగలో తొక్కి, ఆలయ పవిత్రతను భంగపరుస్తూ పలువురు తెలుగుదేశం నాయకులు తమ కుటుంబ సభ్యులతో సహా మహాద్వారం గుండా ఆలయంలోనికి ప్రవేశించారన్న వార్త భక్తజనులను కలచి వేసింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా వెళ్లడం తెలుగుదేశం నాయకులకు ధర్మబద్ధం, న్యాయబద్ధం. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో కార్మిక మంత్రి చేసిన తగాదా అంతా ఇంతా కాదు. ఆలయంలో, భగవత్ సన్నిధిలో అందరూ సమానులే. ఈ సత్యాన్ని తెలుగుదేశం నాయకులు గ్రహిస్తే మంచిది. అనంత శయనం అయ్యంగార్ లోక్‌సభ స్పీకర్‌గా వున్నప్పుడు తిరుమల వచ్చి సాధారణ భక్తుల మాదిరి దర్శనం చేసుకొని వెళ్లేవారు. ఇస్లాం, క్రైస్తవ మతంలో ధనిక, పేద లంతా భగవంతుని ముందర సమానం. మసీదుల్లో, చర్చిల్లో అందరూ ఒకే వరుసలో నిల్చొని ప్రార్థన చేస్తారు. మరి హిందూ మతంలో భగవంతుని వ్యవహారంలో ఈ నిబంధన ఎందుకు లేకుండా పోయిందో?

హైదరాబాద్ *ప్రొఫెసర్ నాగరాజారావు*

ఉపాధ్యాయుల బరితెగింపు

ఉపాధ్యాయులంటే సమాజంలో పూర్వం ఎంతో గౌరవం వుండేది. కాని ఈ మధ్య జరిగిన సంఘటనలు చూస్తుంటే ఉపాధ్యాయులపై గౌరవం సన్నగిల్లి పోతూంది. గౌరవంగా వుద్యోగం చేసుకోకుండా ఆత్మకూరులో ఒక ఉపాధ్యాయుడు కిడ్నాపర్‌గా మారాడు. సీతారాంపురం మండలంలో మరో ఉపాధ్యాయుడు సకిలి కుల సర్టిఫికెట్ల సృష్టికర్తగా మారాడు. పనికి ఆహారపథకం బియ్యం గోల్మాల్, క్రాట్ స్కూల్స్ బిల్డింగులు, చైల్డింగ్ స్కీముల నిర్వాహకులుగా ఉపాధ్యాయులు మారడం దారుణం. ఉపాధ్యాయులు ఈ వ్యవహారాల విషయమై ఆత్మ విమర్శ చేసుకొంటే బాగుంటుంది.

ఆత్మకూరు *సహ ఉపాధ్యాయుడు*

ప్రజల డబ్బుకు రక్షణేది?

రాష్ట్రంలోని సహకార బ్యాంకులలో అవినీతి అక్రమాలు ఎక్కువై పోయాయి. దీనివల్ల డిపాజిటర్లు దాచుకున్న డబ్బుకు రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకార బ్యాంకుల పాలక వర్గాలు బాధ్యత వహించేలా రిజర్వు బ్యాంక్ చర్యలు తీసుకోవాలి. లేకుంటే సహకార రంగంపైనే ప్రజలకు విశ్వాసం పోయే ప్రమాదముంది. సరళీకృత ఆర్థిక విధానాల్లో భాగంగా రిజర్వు బ్యాంకుకు కొన్ని విధి విధానాలను మార్చడం వల్ల, సరైన ప్రమాణాలు పాటించకుండా అర్బన్ బ్యాంకులు డిపాజిట్లు సేకరించాయి. వీటిని ప్రభుత్వం పర్యవేక్షించక పోవడం వల్ల హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో లక్షన్నర మంది డిపాజిటర్లు వీధిన పడ్డారు. ప్రజలనెత్తిన కుచ్చు టోపీలు పెట్టిన పట్టణ సహకార బ్యాంకుల పాలక వర్గాలపై కేసులను విచారించేందుకు ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చెయ్యడం అవసరం. ఇక్కడ మోసాలకు పాల్పడి చేతికాలకు పారిపోయిన వారిని తిరిగి రప్పించేందుకు ఇంటర్‌పోల్‌ను అప్రమత్తం చేయాలి. డిపాజిటర్లకు న్యాయం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలి.

నెల్లూరు *పి. అరుణకుమారి*

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

తీసుకోవడం బాగుంటుంది.

155 సీసాల బ్రాందీ

గతవారం నెల్లూరు నవరాల వీధిలో ఎం.నారాయణ ఇంట్లో 155 సీసాల విదేశీ బ్రాందీ రకాలు పట్టుబడ్డ విషయం పాఠకులకు తెలిసిందే. ఆ రోజు ఆ బ్రాందీ సీసాలతో బాటు నారాయణ భార్య కామాక్షమ్మ, మరదలు గోవిందమ్మ మామ వేనాటి కుప్పుస్వామిలు అరెస్ట్ గావింపబడి, జామీన్ మీద విడుదల చేయ బడ్డారు.

16 తేది సాయంకాలం నారాయణ 65 బ్రాందీ సీసాలతో మద్రాసు పోలీసులచే అరెస్ట్ చేయబడి, బెయిల్ మీద వదిలి పెట్టబడ్డాడు. ఆ సీసాలు బెంగుళూరు నుండి తీసుక వచ్చే వాడని, ఆ కారు మరొక వ్యక్తినిగూడా పట్టుకున్నారని తెలుస్తున్నది. అచ్చట నారాయణను పట్టుకున్న వార్త ఇచ్చట పోలీసులకు తెలియ జేయబడింది. కాని ఇక్కడకు ఆ వార్త చేరేలోగానే వీరుగూడా ఆ ప్రయత్నంలో వుండినారని తెలుస్తున్నది. నారాయణ నెల్లూరుకు వచ్చి వున్నాడని అతనిపై ఇంకా ఛార్జిషీటు పెట్టలేదని తెలుస్తున్నది.

పైడా సుబ్బరామయ్యగారి కేసు త్రోసివేత

సన్నతీగే బ్లాక్ మార్కెట్‌లో అమ్మినాడనే నేరం కింద నెల్లూరు ఫస్టు క్లాసు మేజస్ట్రీటు సుబ్బరామయ్య గారికి వెయ్యి రూపాయలు జుల్మానా విధించడం తర్వాత అపీలులో జిల్లాజడ్జి మాడువందలకు తగ్గించడం పాఠకులకు తెలిసిందే. దీనిమీద హైకోర్టులో అపీలు చేయబడి జస్టిస్ సోమసుందరం గారి ఎదుట పరిశీలనకు రాబడి 16.10.52 తేదిన జుల్మానా త్రోసివేసి నిర్దోషిగా తీర్పు చెప్పిరి.

***

వీధికి కనీస అవసరాలైన లైట్లు, చెత్తతొట్టి, మురికికాల్వ సౌకర్యాలు కల్పించ వలసిందిగా తాడివారివీధి రెంట్ పేయర్లు మున్సిపాల్టీని కోరి వున్నారట. కొత్త కౌన్సిలర్ గారు!అదేమిటో మునిసిపాలిటీ గొంతుమీద కూర్చొని ఆ పని చెయించవయ్యా.

ఆచార్య రంగా జన్మదినం

నవంబర్ 7వ తేది భారత రైతు కూలీ ప్రజలకు పర్వదినం. ఆనాడే అఖిల భారత రైతు ఉద్యమ నిర్మాత, సారథి, నాయకుడు అయిన ఆచార్య రంగా గారి జన్మదినం. వచ్చే నవంబర్ 7న రంగా గారి జీవిత రంగంలో 53వ సంవత్సరం అడుగిడుతుంది.

నెల్లూరు సంగతులు

4పేజీ తొరవ

ఏదైనా వస్తువులు తీసుకొని వెళ్లాలన్నా స్వంతదారులు పతరాని పాట్లు పడాల్సిందే. లారీల డ్రైవర్లు 24 గంటలు కొట్టి హరన్లతో తమకు నిద్రకూడా కరువయ్యిందంటున్నారు. పిల్లలు ఈడుకోవడానికి వీధిలోకి రాలేని పరిస్థితి. ఇటీవల లారీలు ఢీకొట్టడంతో ఇద్దరు పిల్లలు మరణించడంతో ఈ ప్రాంతీయులు భయభ్రాంతులై పోతున్నారు. లారీలను స్టార్ట్ చేసే సమయంలో హైజింగ్ శబ్దాలకు ఈ ప్రాంతీయులకు పిచ్చిపట్టి పోతుంది. ఇళ్లలో వస్తువులు ప్రతినిత్యం శుభ్రపరుస్తున్నా మట్టి పేరుక పోతుందంటున్నారు. లారీలు పార్కింగ్ చేయవద్దంటే పార్శిల్ సర్వీసుల యజమానులు గొడవకు దిగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఎస్పీ కలగజేసుకొని ట్రాఫిక్ పోలీసులను పురమాయించి తమను లారీ పార్శిల్ సర్వీసుల బారి నుంచి గట్టెక్కించమంటున్నారు.

వేదాయపాళెం స్టేషన్‌లో వసతులు లేవు!

నెల్లూరు వేదాయపాళెం రైల్వే స్టేషన్‌లో కనీస వసతులు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్లాట్‌ఫారంపై మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫుట్‌ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రయాణీకులు రైలు పట్టాలు దాటి పోవాల్సి వస్తోంది. స్టేషన్‌లో విద్యుత్ దీపాలు వెలగక పోవడం వల్ల రాత్రి వేళల్లో రైలు దిగే ప్రయాణీకులు ఇక్కట్లు పడుతున్నారు. ప్లాట్‌ఫారం ఎత్తు పెంచక పోవడం వల్ల రైలెక్కను పడరాని పాట్లు పడుతున్నారు. ఈ స్టేషన్ నుంచి నిత్యం రెండు వేల మంది ప్రయాణీకులు ప్రయాణిస్తున్నా బుకింగ్ క్లర్క్ లేకపోవడం విడ్డూరమనిపిస్తుంది. సైకిల్ స్టాండ్ లేక పోవడం వల్ల ప్రతి నిత్యం ఇతర ప్రాంతాలకు వెళ్లి డ్యూటీలు చేసుకొని వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. స్టేషన్‌లో కనీస వసతుల ఏర్పాటుకు ఉన్నతాధికారులు, ఎమ్పీ కృషి చేయాల్సి వుంది.



పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని మదర్ థెరిస్సా అనాథ ఆశ్రమంలోని అభాగ్యులకు దుప్పట్లు, పండ్లు అందజేస్తున్న ఎస్పీ సతీమణి గీతిక.

అమర పోలీసుల సంస్మరణ దినం

విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు పలువురు ప్రముఖులు శ్రద్ధాంజలి ఘటించారు, 21తేది అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా టౌన్‌హాల్‌లో జరిగిన సభలో పలువురు పట్టణ ప్రముఖులు జిల్లా కలెక్టర్ అనంతరాము, ఎస్పీ రాజేంద్ర నాధ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాన్ని కలెక్టర్ అనంతరాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సాంఘిక భద్రతే ధ్యేయంగా ప్రజాస్వామ్య పరిరక్షణలో అసువులు బాసిన పోలీసులను సంస్మరించే దినం ఇది. ఈ సంవత్సరం శాంతిభద్రతలను కాపాడుతూ విధి నిర్వహణలో ఆంధ్ర ప్రదేశ్‌లో 47మంది పోలీసులు ప్రాణాలు పోగొట్టుకొన్నారు. మత ఘర్షణలు, తీవ్రవాదులు, ఇతర అసాంఘిక శక్తుల అరాచకాల వల్ల మన భారతావనిలో హింస పెచ్చుపెరిగి శాంతి భద్రతలు అదుపు తప్పి పోలీసు వ్యవస్థకు పెనుసవాలుగా నిలచిందన్నారు. సభలో పోలీసులు - ప్రజల మధ్య సత్సంబంధాలు, వారి మధ్య అపోహలను తొలగిస్తాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పోలీసు పెరేడ్ గ్రౌండ్ నుంచి సోమవారం ఉదయం ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఎఎస్పీ, పట్టణ, రూరల్ డిఎస్పీలు, సిఐ, ఎస్‌ఐలు, సివిల్, ఎఆర్ పోలీసులు, పట్టణంలోని ప్రజా సంఘాల వారు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఆత్మకూరు బస్టాండ్ వరకు సాగింది.

యూనివర్సిటీ జట్టు మేనేజరుగా విఆర్‌పిడి

నెల్లూరు విఆర్ కళాశాల ఫిజికల్ డైరక్టర్ ఎం. రవీంద్రబాబు అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీల్లో పాల్గొనే, ఎస్వీయూనివర్సిటీ జట్టు మేనేజర్‌గా నియమితులయ్యారు. ఈ నెల 28తేది నుంచి కోయంబత్తూరులోని భారతీయార్ యూనివర్సిటీలో ఇవి జరుగుతాయి. 45యూనివర్సిటీలు పాల్గొనే ఈ పోటీల్లో ఎస్వీ యూనివర్సిటీ జట్టులో విఆర్ కాలేజి విద్యార్థులు బి. సతీష్, షేక్ అల్తాఫ్, బి.మోహన్ స్వరూప్ కూడా ఎంపికై తిరుపతిలో శిక్షణ పొందుతున్నట్లు రవీంద్రబాబు చెప్పారు.

అగ్ని బాధితులకు రెడ్‌క్రాస్ సహాయం

విజయమహల్ గేటు సమీపాన 19తేది అగ్ని ప్రమాదంలో ఇళ్లు కాలిపోయిన పన్నెండు కుటుంబాల వారిని రెడ్‌క్రాస్ ఆదుకొని తమవంతు సాయం చేసింది. రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ ఎం.ఆర్. గంగాధర్, కార్యదర్శి డాక్టర్ ఎవి. సుబ్రహ్మణ్యం ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి బాధితులకు ఐదు వందల రూపాయల విలువ చేసే వంటసామాగ్రి, దుప్పటి, చీర, లుంగీ, రెండు స్టీలుప్లేట్లు, రెండు స్టీలు గ్లాసులు అందజేశారు.

నకిలీ కులధృవీకరణలపై విచారణ జరపాలి

ఈ యేడాది టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి నకిలీ కుల ధృవీకరణ పత్రాలతో ఉద్యోగాలు పొందిన వారిని గుర్తించి శిక్షించాలని జిల్లా దళిత విద్యార్థి సేన అధ్యక్షుడు అరవ పూర్ణప్రకాష్ కోరారు. సీతారామపురం, కలువాయి, మర్రిపాడు, ఆత్మకూరు, పొదలకూరు, ముత్తుకూరు, తోటపల్లి గూడూరు ఎమ్మార్వోలు ఈ సర్టిఫికేట్లు ఇచ్చినట్లు, దొంగ సర్టిఫికేట్లు సృష్టించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లయన్స్‌క్లబ్ ఉచిత దంతవైద్య శిబిరం

లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు ఆధ్వర్యంలో ఎసినగర్‌లోని మునిసిపల్ పాఠశాలలో 13తేది ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని మునిసిపల్ కౌన్సిలర్ శ్రీధరకృష్ణారెడ్డి ప్రారంభించగా మందులిచ్చే కార్యక్రమాన్ని లయన్ రీజనల్ ఛేర్మన్ పత్తి ఆనందకృష్ణ ప్రారంభించారు. డాక్టర్ కొండారెడ్డి నేతృత్వంలో పది మంది దంత వైద్యులు 200 మంది రోగులను పరీక్షించి మందులు, టూత్‌పేస్టులు పంచిపెట్టారు.

అమరులు

4 పేజీ తొరవ

జిల్లాలో పత్రికల్లో ప్రకటన ఖర్చుగా వినియోగించిన మొత్తాలను వీరి కుటుంబాలకు ఇచ్చి వుంటే ఎంతగానో బాగుండేది. కాని ఆ ఆలోచన పోలీసు అధికారుల సంఘానికి, పోలీసు వున్నతాధికార్లకు రావడం లేదు.

బోగస్ సాగసు

4వ పేజీ తొరవ

మని ఎమ్మార్వోలను ఆదేశించారు. వారి విచారణలో 155 మందికిపైగా టీచర్లు బోగస్ కుల సర్టిఫికేట్లు దాఖలు చేసినట్లు నివేదికలు రావడంతో జాయింట్ కలెక్టర్ ఆశ్చర్యపోయారు.విచిత్రమేమిటంటే నెల్లూరు, గూడూరులలో నకిలీ కుల సర్టిఫికేట్లు పొందిన పలువురి చిరునామలు సర్టిఫికేట్లు యిచ్చిన ఎమ్మార్వోల కార్యాలయాల సిబ్బంది తెలుసుకోలేక పోయారు. నకిలీ కుల సర్టిఫికేట్లు ఇచ్చిన ఎమ్మార్వోల చేతనే ఈ విచారణ జరిపించడం విమర్శలకు దారి తీసింది. ఈ విచారణ దొంగలను పట్టుకోమని దొంగలకే చెప్పినట్లు వుందని పలువురు నిరుద్యోగులు వాపోతున్నారు. నకిలీ కుల సర్టిఫికేట్లు దాఖలు చేశారని ప్రాథమిక విచారణలో తేలిన వారందరి పోస్టింగ్ ఆర్డర్స్ జెసి రద్దు చేశారు. ఎవరు కోరకపోయినా 2000, 2001 సంవత్సరాల్లో జరిగిన రిక్రూట్‌మెంట్ ఫైళ్ల దుమ్ము కూడా జెసి రావత్ దులిపి విచారణకు ఆదేశించారు. వీటిలో ఎందరు దొంగ టీచర్లు వున్నారో విచారణ పూర్తయితేగాని బయటపడదు. సర్టిఫికేట్ల విచారణ పేరిట వాస్తవ రిజర్వేషన్‌కు అర్హులను సైతం సైదాపురం మండలంలో రెవిన్యూ సిబ్బంది భయపెట్టి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణ లొచ్చాయి. ఈ అవినీతిని బయటపెట్టిన జాయింట్ కలెక్టర్ విచారణ లోతుగా జరపడానికి నిర్దిష్ట విధానాలు ప్రకటిస్తే బాగుంటుంది. అదే విధంగా గత ఐదేళ్లలో వికలాంగ సర్టిఫికేట్లు దాఖలు చేసి ఉద్యోగాలు పొందిన వారిపై ఖచ్చితమైన విచారణ చేయిస్తే పలు ఆసక్తికర విషయాలు బదులుపడతాయి. నకిలీ కుల సర్టిఫికేట్ల కుంభకోణంలో బాధ్యులను తప్పించడానికి పలువురు రాజకీయ నాయకులు రంగ ప్రవేశం చేసినట్లు చెబుతున్నారు. జాయింట్ కలెక్టర్ ఈ వ్యవహారంలో గట్టిగా నిలబడకపోతే నకిలీ కుల సర్టిఫికేట్ల స్కాంకు సమాధికట్టియడం ఖాయం.

కరిష్మా

9 పేజీ తొరవ

బిడ్డను పైకి తీసుక రమ్మని ఆంధ్రప్రదేశ్ ప్రజలను కోరారా? లేదే? నా విషయమే తీసుకొంటే వాస్సగారికి డ్రైవర్‌గా పని చేశాను. రామకృష్ణ సినీ స్టూడియోస్ సినిమాలకు నిర్మాతగా వ్యవహరించినా, ఛీఫ్ కంట్రోలర్‌గానే పేరు వేసుకొన్నాను. అలా ఒక్కో మెట్టు ఎదుగుతూ నేను పైకివచ్చాను. కాబట్టి ఎవరికివాళ్లే పైకి రావాలి. అలా కాకుండా అనుక్షణం గమనిస్తూ, సలహాలిస్తూ పోతే ఎవరూ పైకిరారు. ఎన్టీఆర్ సొంతంగా ఎదగడం చూసి తండ్రిగా ఎంతో గొప్ప అనుభూతి పొందుతున్నట్లు చెప్పుకొచ్చారు.



నెల్లూరు మునిసిపాలిటీకి కేటాయించిన డిఎఫ్‌ఐడి నిధుల్లో మురికివాడలకు అన్యాయం జరిగిందంటూ కలెక్టర్ అనంతరాముకు వివరిస్తున్న మహిళ. ఎమ్మెల్యే వివేకానందరెడ్డి కూడా ప్రక్కన వున్నారు.

చిత్రసమీక్ష

9వ పేజీ తొరవ

సంపూర్ణరూపంలో నిలవటం. ఇటు ప్రియుడికి అటు తండ్రికి మధ్య అంజలి ప్రేమ సంఘర్షణలో నలగటం చక్కగా కుదిరాయి. ఈ సన్నివేశాలలో అంజలి పాత్రలో శ్రియ చాలా సహజంగా నటించింది. తన ప్రేమకు అంజలి తండ్రి

గుంపులో - ఒక మొగం

ఆ కండ్లు

దుగ్గిశెట్టి వెంకటరమణయ్య

కడగండ్ల మునిగిన కండ్లలో దీనత్వం
రూపుగొన్న వెర్రపు
ఘనీభవించిన - కన్నీరు
కన్నీటిలో ప్రతిఫలించే భీతి
నిస్తబ్ధ చలనం - మనిషిలో
కంటి పాపలో ఎదుటివాడి - కారణం లేని క్రౌర్యం
దౌష్ట్యం ద్యోతకం
ఈ మానవుడు - దీనుడు - విచేష్టుడు
శుష్కముఖుడు - ఉన్మాద తరంగం ముందు
మానవత్వం లేని మతోన్మాదం ముందు నిలచిన దైన్యం
స్వార్థపూరిత క్రూరత్వం ఎదుట నిలచిన మనిషి
కరుణకై - అర్చన - ప్రార్థన - ఆవేదన
పిచ్చిపట్టిన గుంపుకు హృదయం లేదు - నయనం లేదు
ఉన్మాద మానవ సమూహం
కర్కశత్వం ముందు కైమోడ్పు - నిస్సహాయ మానవుడు
ఫలితం - ఉన్నదా!
ఒక కరుణా తరంగం - ఉవ్వెత్తున లేస్తుందా! క్రూరత్వాన్ని నిలుపుతుందా
లేకుంటే మానత్వానికి మనుగడలేదు
మనిషి తన సమాధిని తానే కట్టుకుంటాడా!
పాలకుడు - ప్రజాపాలకుడు కావాలి
ప్రతివాడి కన్నీరు తుడవలేం
కానీ కన్నీటికి కారణం కాకూడదు
ఆనాటి నుండి ఈనాటి వరకు
మానత్వానికై - మనిషి పోరాటం.

అన్నల భయం

కపీజీ కొరవ

కార్యక్రమం చేపట్టారు. నిందితుల తర ఫున పెద్దపెద్ద కార్లు, ఖద్దరుబట్టల నేతలు తిరగటం, వారు పోలీసు అధికారులతో సన్నిహితంగా ఉండటం పలు అనుమానాలకు అస్కారం కల్పిస్తూంది. అన్నిటి కంటే ఘోర మేమంటే కావలి డిఎస్పీ ఆరోజు అక్కడే వుండి చోద్యం చూస్తుం డటం. జోక్యం చేసుకొని ఈ కేసును ప్రత్యేక అధికారి ద్వారా విచారణ జరి పిస్తే బాధితులకు న్యాయం జరుగు తుంది.

వరుస దోపిడీల వెనుక నక్సల్స్ హస్తం?

జిల్లా సరిహద్దు ప్రాంతంలోని రహదారులలో ఇటీవల జరుగుతున్న వరుస దోపిడీల వెనుక నక్సల్స్ ప్రమేయం ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇటీవల కాలంలో నెల్లూరు, కడప, బద్వేలు, దుత్తలూరు, ఉదయగిరి-నెల్లూరు రహదారులపై వరుస దోపిడీలు జరుగుతున్న విషయం తెల్సిందే. పోలీసులు ఎంతటి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటున్నా దోపిడీలు ఆగడం లేదు. దుండగులు అయితే ఒకటి రెండు దోపిడీలు చేసి వెళ్లిపోయే వారని,ఇది నక్సల్స్ పని అయివుంటుందని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇటీవల ఆత్మకూరులో బాలుర కిడ్నాప్ వెనుక నక్సల్స్ ప్రమేయం వుందని ప్రచారం జరిగింది. అయితే వీరు నకిలీనా? అసలా? అనేది తెలియ రావడం లేదు. కిడ్నాప్ కేసులో ప్రధాన సూత్రధారులుగా అరెస్ట్ అయిన వారికి నక్సల్స్‌తో ప్రమేయం ఉందనే ప్రచారం వినిపిస్తూంది. అయితే పోలీసులు తమ వారిని అరెస్ట్ చేసి వుండడంతో పలు కేసులు పెట్టి జైలుకు పంపడంతో అందుకు ప్రతీకార చర్యగా దోపిడీలు చేస్తున్నారనే అనుమానం పోలీసులకు కలుతూంది. దోపిడీలు జరిగిన అరగంటలోపే జిల్లా పోలీసులకు సమాచారం అందటం, మొబైల్ తిరిగే పోలీసులకు దోపిడీ జరిగిన విషయం తెలియక ముందే, జిల్లా పోలీసులకు తెలియటం తదితర సంఘటనల దృష్ట్యా, ఉదయగిరి నియోజక వర్గంలో ఇటీవల కాలంలో అపరిచిత వ్యక్తుల సంచారంతో మరింత అనుమానిస్తున్నారు. వరుస దోపిడీలు జరుగుతున్నా అందుకు సంబంధించిన ఫిర్యాదులు మాత్రం పోలీసులు స్వీకరించకుండా వారిని బెదిరించి పంపుతున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయి.

విలేఖరులపై మండి పడుతున్న సిఐ

అత్తమీద కోపం - దుత్తమీద చూపించినట్లు విలేఖర్లపై ఆత్మకూరు సిఐ మండిపడుతున్నాడు. వున్న వాస్తవాలు వ్రాస్తే ఆయనగారికి రుచించటం లేదు. వార్తలు రాస్తే మాకే మవుతుందని విలేఖర్లపై రుసరుస లాడుతున్నారు. అసలు విషయం ఏమిటంటే దోపిడీల గురించి, స్టేషన్‌లో జరిగే అవినీతి గురించి వార్తలు వ్రాయ కూడదట. మర్రిపాడు స్టేషన్‌లో గత పన్నెండు రోజుల నుండి ఒక బాధితుడు ఉన్నాడు. ఆయిల్ ట్యాంకర్ బోల్తాపడిన సంఘటనలో ఒక డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. పన్నెండు రోజులుగా అరెస్ట్ చూపకుండా స్టేషన్‌లోనే వుంచి పోలీసులు డబ్బులు డిమాండ్ చేశారు. తన దగ్గర డబ్బులు లేవని ఖర్చులకు తెచ్చుకొన్నవికూడా అయిపోయాయని చెప్పినా అతనిని కోర్టుకు హాజరు పరచలేదు. ఈ విషయం విలేఖర్లకు బాధితుడు తెలిపాడు. అది తెలుసుకొన్న సిఐ విలేఖర్లతో మీరు వార్తలు వ్రాస్తే మాకేమవుతుంది. ఏదైనా రాసుకోండి దోపిడీల గురించి వార్తలు రాస్తే ఏమవుతుంది. మీ ఇష్టం వచ్చినట్టు వార్తలు రాస్తారా రాసుకపోండి అన్నారు. పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న అన్యాయాలపై వార్తలు రాస్తే ఆయన గారికి రుచించటం లేదు.

హాస్టళ్లలో 90శాతం ఉత్తీర్ణత

వచ్చే ఏడాది హాస్టళ్లలోని విద్యార్థులు 90శాతం ఉత్తీర్ణత సాధిస్తారని, గత సంవత్సరాలతో పోల్చుకుంటే ఇటీవల కాలంలో ఉత్తీర్ణత శాతం పెరుగుతోందని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు డి.వి. రమణమూర్తి అన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో మూడు రోజులపాటు నిర్వహించే క్రీడా సంబరాలు పొదలకూరులో ప్రారంభించి మాట్లాడారు. పాఠ్యాంశాల్లో క్రీడలు కూడా ఒక భాగమని, గత ఏడాది గుంటూరులో జరిగిన క్రీడోత్సవాల్లో 16బహుమతులు జిల్లా విద్యార్థులు సాధించారన్నారు.జిల్లాలో 14హాస్టళ్ల భవనాలు నిర్మించేందుకు 16లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని, 146సంక్షేమ హాస్టల్లు జిల్లాలో వుండగా, 86 హాస్టళ్లకు మాత్రమే పక్కా భవనాలున్నాయని, 58 హాస్టల్లు అద్దె భవనాలలో నడుస్తున్నాయన్నారు. జిల్లా గ్రైజరి అధికారి సురేంద్ర బాబు, ఎస్ఐ. శ్రీనివాసరావు, గూడూరు, పొదలకూరు ఎఎస్‌డబ్ల్యూలు గురవయ్య, రమణయ్యలు, పొదలకూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాదేవిలు ఈ సమావేశంలో ప్రసంగించారు.

బ్యాంకు దోపిడికి విఫలయత్నం

మనుబోలు గ్రామంలోని స్టేట్ బ్యాంకు దోపిడీకి సోమవారం రాత్రి విఫలయత్నం జరిగింది. దోపిడీ దొంగలు బ్యాంకు వెనుకవైపున వున్న కిటికీ కమ్ములను గడ్డపారతో తొలగించి బ్యాంకు లోనికి ప్రవేశించారు. ఆ గది డైనింగ్‌హాల్ అయినందువల్ల, అక్కడ కుర్చీలు, ప్లేట్లు తప్ప మరేమీ కంట పడకపోయే సరికి, వేరే రూములో కి పోయేందుకు అస్కారం లేనందువల్ల దొంగలు తిరుగు ముఖం పట్టారు. ఈ విషయమై బ్యాంకు మేనేజర్ నరసింహారావు విలేఖరులకు వివరిస్తూ ఇటువంటి సంఘటనలు ఎప్పుడు జరగలేదు. ఇదే మొదటిసారి. దొంగలు డైనింగ్ హాలులోకి ప్రవేశించారు కాబట్టి బ్యాంకుకు పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. విషయం తెలిసిన వెంటనే గూడూరు సిఐ వీరారెడ్డి, మనుబోలు ఎస్ఐ జి. శ్రీనివాసులునాయుడు, ఎఎస్ఐ సత్యనారాయణ, సంఘటనా స్థలానికి చేరుకొని వేలి ముద్రల అధికారులను పిలిపించి, నమూనాలు సేకరించారు. బ్యాంకుకు నైట్ వాచ్‌మెన్ లేనందువల్ల బ్యాంకు దోపిడీకి అనుకూలంగా మారింది.

నెల్లూరు రెండవ అదనపు జిల్లా కోర్టులో

I.A.No:27/2002
O.S.No:43/2000

1. దొడ్ల సాయినారాయణరెడ్డి, పైవారు, అల్లి దొడ్ల అరుణ మరియు యింకొకరు.. పిటీషనర్లు

Vs

8. పూండ్ల వెంకురెడ్డి S/o. లేట్ వెంకురెడ్డి, రామ్మూర్తినగరు, నెల్లూరు-3 మరియు యితరులు.. రెస్పాండెంట్లు

పై నంబరున పిటీషనర్లు, డబ్బులకు దావాలో ప్రతివాదిగా కలుపమని కోరుచూ పిటీషను దాఖలు చేసియున్నారు. మీకు నోటీసు నిమిత్తం తేది: 1.11.2002 నాడు వాయిదా వేసియున్నారు. కావున తమరు సదరు తేదినాడు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు యెదుట హాజరయి తమకుగల అభ్యంతరాలను తెలుపుకొనవలసినది. లేనిచో కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.శ్రీనివాసులురెడ్డి
పిటీషనర్ల తరపు అడ్వకేట్, గాంధీనగర్, నెల్లూరు

Nandi Ads. Ph: 332093



Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.